పంటల పెట్టుబడిగా ఎకరానికి ఒకపంటకు 4వేల రూపాయలు అందించే మంచి పథకాన్ని తీసుకు వస్తున్న సందర్భంగా ఆత్మహత్యలు చేసుకున్న 3,500 మంది రైతులని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. అదే విధంగా రుణ మాఫీకి వేల కోట్ల రూపాయలు ఇచ్చాము కాబట్టి ఖమ్మం, మెదక్, కరీంనగర్ జిల్లాల్లోని రీషెడ్యూల్ రైతులకూ తప్పనిసరిగా ఇస్తామని గత సంవత్సరం నవంబరు సమావేశాల్లో ముఖ్యమంత్రి గారు తెలియజేస్తూ ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి గారికి తెలియజేయడం జరిగింది. బ్యాంకర్ల నిర్లక్ష్యం వల్ల రుణాలు రీషెడ్యూల్ జరిగిన ఖమ్మం, మెదక్, కరీంనగర్ జిల్లాలోని కొద్ది మంది రైతులకు కూడా ఏవిధంగా న్యాయం చేస్తారనే విషయాల్ని తెలియజేయాలని కోరుతున్నాను.

రైతు సమన్వయ సంఘాలకే ఈ రోజు పూర్తిగా అధికారం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. గతంలో కోర్టు స్టే ద్వారా ఆపేసిన పార్లమెంటరీ సెక్రటరీలనే రైతు సమన్వయ సంఘాలకి ఛైర్మన్‌గా నియమించాము. నామినేషన్ ద్వారా ఎన్నికైన వీరికి పూర్తిగా అధికారాలు ఇచ్చినట్లైతే పనులు ఏవిధంగా జరుగుతాయనే విషయాలని ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బడ్జెట్ స్పీచ్‌లో 1.10 లక్షల ఖాళీ ఉద్యోగాలు ఉన్నాయని చెబుతూ టి.ఎస్.పి.ఎస్.సి. ద్వారా నాలుగు సంవత్సరాల్లో 27 వేల ఉద్యోగాలనే భర్తీ చేసిన మనం మిగిలిన సమయంలో మిగతా ఖాళీలను ఏవిధంగా భర్తీ చేయబోతున్నామనే విషయాల్ని తెలియజేయాలని కోరుతున్నాను. ఉద్యమానికి కేంద్ర బిందువుగా ఉన్నటువంటి యూనివర్సిటీల్లోని నిరుద్యోగులు ఈరోజు తీవ్రమైన మానసిక ఆందోళన చెందుతున్నందున ఆ యూనివర్సిటీలు ఉద్యమాలతో రగిలిపోతున్నాయి. కావున, ఉద్యోగాలు భర్తీ చేసేందుకు మనం ఏరకమైన చర్యలు తీసుకుంటున్నామనే విషయాలని ఆలోచించాలని కోరుతున్నాను.

**12.10 ప.** అదే విధంగా 1998డి.ఎ.సి., మరియు 2000డి.ఎ.సి.ల్లో కొంతమంది ఆగిపోయారు. వాళ్లకు సంబంధించిన స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. టీచర్లకు సంబంధించిన ప్రమోషన్ల విషయంలో, ఉమ్మడి సర్వీసు రూల్స్‌కి సంబంధించి, ఎమ్.ఇ.ఒ. పోస్టులకు సబంధించి కూడా చూడాల్సిన అవసరం ఉంది.

మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఉన్న హోంగార్డులకు సంబంధించి, ప్రమోషన్లు ఇచ్చి ఆపిన కానిస్టేబుళ్ల విషయంలో కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది. నవంబర్‌లో జరిగిన సమావేశాల్లో బి.సి.లకు సంబంధించిన సమస్యల అంశాన్ని, ఈ సమావేశాల్లో ఒక రోజు చర్చ జరుపుతామని ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. బి.సి.లకు ప్రత్యేక బడ్జెట్ ఇస్తామని, రిజర్వేషన్లకు సంబంధించిన తీర్మానం చేస్తామని ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఒకరోజు బి.సి.లకు సంబంధించిన సమస్యలపై చర్చించే విధంగా చూడాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎస్.సి., ఎస్.టి., సబ్‌ప్లాన్ నిధుల ద్వారా రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో కొంత ప్రత్యేక నిధి ఇవ్వాలని, గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. సబ్‌ప్లాన్ నిధుల నుండి రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో ఏ రకంగా ఇవ్వబోతున్నామో చెప్పాల్సిన అవసరం ఉంది. గత సంవత్సరం ఫెడరేషన్స్‌కి నిధులు కేటాయించినా, ఖర్చు చేయలేదు. ఎమ్.బి.సి. కార్పొరేషన్‌కు వెయ్యి కోట్ల రూపాయలని కేటాయిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు ఎమ్.బి.సి.లను గుర్తించలేదు. జి.ఎ.డి. శాఖ ద్వారా ప్రభుత్వం కొన్ని వేల జీఓలను అప్‌లోడ్ చేసే విషయంలో కొంత ఇబ్బంది జరుగుతోంది. ప్రజల విషయంలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల అమలు కోసం జారీ చేస్తున్న జీఓలను అప్‌లోడ్ చేయడంలో కొంత ఇబ్బంది జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు వివిధ అంశాల మీద మాట్లాడాలి. ఆర్థిక శాఖ మంత్రి గారు కూడా ఈ విషయంలో మాట్లాడే అవసరం ఉంది. నేను మాట్లాడిన అన్ని అంశాలపై వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మీరు అనుకున్న అంచనాలకు బడ్జెట్ లోటును ఏ రకంగా పూడుస్తారో చెప్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):-** అధ్యక్షా, ఈరోజు ద్రవ్య వినియోగ బిల్లు ఆమోదం విషయానికి సంబంధించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రతిపాదించింది. కానీ, ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అంత డబ్బు ఖర్చు చేయలేదు. ఇవి గాక రూ.38,752కోట్లు బి.సి. కార్పొరేషన్‌కి ఇచ్చారు. వాస్తవంగా, గత నాలుగు సంవత్సరాల బడ్జెట్, ఈ బడ్జెట్ చూసినట్లైతే, ఆమోదానికి పెడుతున్న బడ్జెట్‌కు, ఖర్చు చేస్తున్న బడ్జెట్‌కు వ్యత్యాసం చూడాల్సిన అవసరం ఉంది. ఏ బడ్జెట్ అయినా ఆ రాష్ట్ర ప్రగతికి ఉపయోగ పడేదిగా ఉండాలి. కేటాయింపులకు తగ్గ ఖర్చులు జరగడంలేదు. కొంత బడ్జెట్ మిగిలిపోతున్నది.

గ్రీన్ హౌస్ వ్యవసాయం, పల్లె ప్రగతి, మన ఊరు, మన ప్రణాళిక, ఉద్యోగాలు, దళితులకు మూడెకరాల భూమి, కె.జి.టు పి.జి. నిర్బంధ ఉచిత విద్య, ప్రతి జిల్లాకు సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి వంటి విషయాల్లో ప్రభుత్వం శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అంశంలో 9750 ఇండ్లు అంటే, పేదలు, దళితులు, గిరిజనులు ఆశించిన దానికి అది సరిపోదు. నాలుగు సంవత్సరాల్లో ఒక్కో జిల్లాలో ఒక్కో వైవిధ్యం చూశాము. నా నియోజక వర్గంలో దాదాపు వెయ్యి ఇండ్లు పూర్తయ్యాయి. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే, అర్హులైన వాళ్లందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి. అన్ని ఇండ్లూ ఒకే చోట కట్టాలంటే ప్రభుత్వానికి చాలా ఇబ్బంది అవుతుంది. దళితులు, గిరిజనులు, పేదలు కోరిన చోట వాళ్లకు ఇండ్లు కట్టించి ఇచ్చే ఆలోచన చేయండి. ప్రభుత్వం చేపట్టింది మంచి కాన్సెప్ట్. కాబట్టి, బాగా అమలు జరిగే విధంగా చూడాలి. కానీ, కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. నియోజకవర్గానికి 1340 ఇండ్లు మాత్రమే కేటాయించారు. ఇది ప్రభుత్వానికి, ప్రజలకు కూడా చాలా ముఖ్యమైన సంవత్సరం. కాబట్టి, నియోజక వర్గానికి 15వేల ఇండ్లు కేటాయిస్తేనే బాగుంటుంది.

గిరిజనులకు ప్రస్తుతం 12శాతం రిజర్వేషన్ ఉండాలి. వాస్తమంగా చూస్తే 10శాతమే ఉంది. ఉన్న ఆ 10శాతం రిజర్వేషన్ అయినా అమలు జరపండి. మైనారిటీలకు, వికలాంగులకు ఉన్న 3శాతం రిజర్వేషన్, క్రీడాకారులకు 2శాతం అమలు జరగడంలేదు. ఈ విధంగా నాలుగు సంవత్సరాల్లో మీరు ఇచ్చిన హామీలు అమలు జరగలేదు. ఇప్పటికైనా అమలు జరపండి.

హైదరాబాదు విశ్వ నగరమని అన్నారు. కానీ, చిన్న చినుకు పడినా మొత్తం నగరమంతా నీటితో మునిగిపోతోంది. ఈ మహా నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని 2015సంవత్సరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా రూ.17,633కోట్లతో 56,294 పనులను 2018 సంవత్సరానికల్లా పూర్తి చేస్తామని అన్నారు. కానీ, 15శాతం పనులు కూడా పూర్తి కాలేదు. గ్రామజ్యోతి అనే మంచి కార్యక్రమాన్ని మీరు ప్రారంభించారు. వరంగల్ జిల్లాలోని ధర్మనగర్ మోడల్ విలేజ్‌ను మోడల్ గ్రామ పంచాయతీగా తీసుకున్నారు. కానీ, ఆ పనులు పూర్తి కాలేదు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. కానీ, ఆ గ్రామంలో మంచినీరు, రోడ్లు వంటి సదుపాయాలు అందించలేదు. దళితులు, గిరిజనులు, బి.సి.లు చాలా కీలకమైనటువంటి వారు. వాళ్లు, ఈ రాష్ట్రజనాభాల్లో 42శాతం ఉన్నారు. వాళ్లకు కేటాయించిన బడ్జెట్ సక్రమంగా అమలు జరగడంలేదు.

ఈ ప్రభుత్వం ప్రాజెక్టులను చేపడుతున్నది. కానీ, ప్రాజెక్టుల రి-డిజైన్ పేరుతో కాలయాపన చేయవద్దు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయండి. మిషన్ కాకతీయలో చెరువులు, కుంటల పనులు చేపడుతున్నారు. కానీ, ఆయా ఏజెన్సీ ప్రాంతాల్లో చూస్తే, గోదావరి

నీళ్లు వచ్చే విధంగా కాని, వాగులు గాని, లిఫ్టులు గాని, చెక్ డ్యాములు గాని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. నా నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి గారిని రెండు, మూడు సార్లు కలిసాను. 35గిరిజన గ్రామాలకు రూ.100కోట్లు ఖర్చు పెడితే తప్పకుండా పంటలు పండించే అవకాశం ఉంది. మిషన్ కాకతీయతోబాటు ఇటువంటి వాటికి మీరు ప్రాధాన్యత ఇవ్వండి.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు కేటాయించిన నిధులు ఖర్చు కావడంలేదు. ఆ డబ్బులు ఏమౌతున్నాయి, గ్రామాలకు మంచినీళ్లు, రోడ్లు, విద్యుత్తు అంశాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ సబ్‌పాన్ నిధులు ఖర్చవడంలేదు. నోడల్ ఏజెన్సీకి స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాల్సిన అవసరం ఉంది. నిరుద్యోగసమస్య చాలా తీవ్రంగా ఉంది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాను.

12.20 మ.

**MR.SPEAKER:** Discussion on Appropriation Bills is over. Now reply by the Hon'ble Chief Minister…

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, ద్రవ్య వినిమయ బిల్లుకు సంబంధించిన చర్చలో గౌరవనీయులు అక్బరుద్దీన్ ఓవైసీగారు, కిషన్‌రెడ్డిగారు, సండ్ర వెంకటవీరయ్యగారు, సున్నం రాజయ్యగారు ప్రసంగించి అమూల్యమైన సలహాలు ఇచ్చారు. కొన్ని దీవెనలు, శాపాలు కూడా పెట్టారు. The broad fiscal policy lies with the Government of India అని నేను ఇప్పటికే దాదాపు నాలుగుసార్లు అసెంబ్లీలో చెప్పానని అనుకుంటున్నాను. మళ్లీ కూడా చెబుతున్నాను. మన దేశానికి సంబంధించిన అరేంజ్‌మెంట్ ఏవిధంగా ఉందంటే పేరుకు రాష్ట్రాల సమాఖ్య, ఫెడరల్ స్ఫూర్తి అని చెబుతారు కానీ, it is not correct. In practice బ్రాడ్ ఫిస్కల్ పాలసీ అంటే స్థూలంగా ద్రవ్యము, ద్రవ్యానికి సంబంధించిన వ్యవస్థ, దాని నిర్వహణ అంతా కూడా కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ఉంటుందో మనం అలాగే ఉండాల్సి వస్తుంది. We have to be like Government of India and we cannot be unlike Government of India. We have to be alike. No State in India can be unlike Government of India except little bit of independence. ఇప్పుడున్న ప్రభుత్వం కొద్దిగా జగ్‌లర్‌గా చేశారు. డెవల్యూషన్‌ను కూడా 42శాతం పెంచుతామన్నారు. వాళ్లు ఇచ్చే సి.ఎస్.ఎస్ అంతా కట్ చేశారు. Big Jugglery has been played. I am saying this with authority. ఊరకే తమాషాగా చెప్పడం లేదు. మిత్రులు కొన్ని మాట్లాడకూడని మాటలు మాట్లాడారు. అజ్ఞానంగా మాట్లాడారని అంటే వాళ్లు బాధపడతారు. ముఖ్యంగా కిషన్‌రెడ్డిగారు 3.5శాతం FRBM పరిధిని దాటిపోయారని చెబుతున్నారు, తప్పకుండా దాటుతుంది. 3.5 శాతం దాటడానికి ఒక బలమైన కారణం ఉంటుంది. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మధ్యలో ఉదయ్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి 9వేల కోట్ల రూపాయలు మన రాష్ట్ర ప్రభుత్వం భరించి తీసుకోవాలని చేశారు. ఆ విధంగా తీసుకోవడం వలన అప్పు శాతం ఆటోమెటిక్‌గా మారుతుంది కదా! ఇది జ్ఞానానికి సంబంధించిన విషయం. ఇటువంటివి చాలా అడ్జస్ట్‌మెట్స్ జరుగుతుంటాయి.

మనందరం ప్రతిపక్షంలో ఉంటే ఒక రకంగా, అధికారంలో ఉంటే మరొక రకంగా మాట్లాడుతుంటాము. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు, అది అమెరికా బడ్జెట్ అయినా, ఇండియా బడ్జెట్ అయినా, ఇండియాలోని 29రాష్ట్రాల్లో ఎవరు బడ్జెట్ ప్రవేశపెట్టినా, ఇది విమర్శ కోసం చెప్పడం లేదు. నేర్చుకోవాలని చెబుతున్నాను. ఎందుకంటే, సభలో చాలా మంది కొత్త సభ్యులు ఉన్నారు. ఆ బడ్జెట్ ఫ్రేమ్ వర్క్ తరువాత పెద్దగా వెసులుబాటు ఉండదు. Everything has to be accounted for. అనుకోకుండా కరువు కాటకమో, ప్రకృతి వైపరీత్యమో వస్తే ఎక్కడికెళ్లి ఖర్చు పెడతారు? మనం మనవాళ్లందరికీ నష్టపరిహారం ఇవ్వాలి. ఈ ప్రపంచంలోనే ఏ దేశం కానీ, ఏ రాష్ట్రం కానీ నష్టపరిహారం ఇచ్చినటువంటి దాఖలాలు లేవు. మన దగ్గర కాదు No Government can give compensation. రైతులకు, ప్రజలకు జరిగే నష్టాన్ని none can compensate in the world. Only relief and rehabilitation measures తీసుకుంటారు. సహాయ కార్యక్రమాలు తీసుకుంటారు తప్ప, కాంపెన్సేట్ చేయలేరు. ఎందకంటే రాష్ట్రబడ్జెటే సరిపోదు.

ఒక లక్ష ఎకరాల పంట నష్టపోతే ఎంత పరిహారం ఇవ్వాలి? ఎక్కడైనా ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా? ఏ ప్రభుత్వమైనా, ఏపార్టీలైనా ఇచ్చాయా? ఈ ఫ్రేమ్ వర్క్ నుంచి మన దేశం బయటపడాలి. ఉన్న ప్రభుత్వాన్ని బద్నాం చేయడం ద్వారా ఓట్లు సంపాదించుకోవాలనే దృక్పథం మన భారత రాజకీయాల్లో బాగా ఉన్నది. అదో దుర్మార్గమైన అలవాటు. కన్‌స్ట్రక్టీవ్‌గా, కాంక్రీట్‌గా మాట్లాడే అలవాట్లు మన దగ్గర లేవు. నేను కూడా కేంద్ర, రాష్ట్రరాజకీయాలలో ఉండబట్టి సుమారు 25 సంవత్సరాలు అవుతున్నది. అధికార పార్టీ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు, అధికార పార్టీకి చెందిన సభ్యులు ఆహా బడ్జెట్, ఓహో బడ్జెట్, ఇది జనరంజకమైనది, గొప్పదని మాట్లాడుతారు. అదే ప్రతిపక్షపార్టీ అయితే సున్నం రాజయ్య నుంచి మా కిషన్‌రెడ్డిగారి వరకు ఇది రైతు వ్యతిరేక బడ్జెట్, ఇది చప్పటి బడ్జెట్ అనుకుంటారు. కొత్త సీసాలో పాతసారా అని విమర్శించడం రొటీన్‌గా వినపడుతుంటుంది. ప్రభుత్వం పెట్టిన దాంట్లో ఫలానా కేటాయింపు మంచిగా ఉందని చంపినా సరే ఒక ప్రతిపక్ష పార్టీ సభ్యుడు కూడా మాట్లాడరు. అలా మాట్లాడితే వాళ్లపార్టీ ఆఫీసులో వాళ్లను కొడతారు.

ఇటువంటి విశ్లేషణాత్మకమైన నిజం పునాదుల మీద నిర్మాణాత్మకమైన ధోరణితో మాట్లాడే పద్ధతి కరువైంది. కాబట్టి ఇటువంటి రాజకీయాలు దేశంలో కొనసాగుతున్నాయి. అది దురదృష్టకరం. ఇప్పటికైనా మారాలని ఆశిద్దాము. కిషన్‌రెడ్డిగారూ, మిమ్మల్ని ఉద్దేశించి నేను చెప్పడం లేదు. మీరు చెప్పిన కొన్ని విషయాల్లో సుద్ధ తప్పులున్నాయి. మీకు ఎవరో రాసిస్తే దయచేసి అలా చెప్పవద్దు. డిస్కమ్స్‌లో రూ.37,500 కోట్ల అప్పులు పేరుకపోయాయని మీరు చెప్పారు. అది కరెక్ట్ కాదండీ. వంద శాతం తప్పు. మనమే కేంద్రం ప్రవేశపెట్టిన ఉదయ్ స్కీం గురించి రూ.9వేల కోట్లు అప్పు తీసుకున్నాము. వాస్తవానికి మనకు అవసరం లేకుండేది. వాళ్లు కొన్ని ఎస్టిమేట్లు చూపిస్తారు. వాళ్లకు రూ.11,900కోట్ల అప్పులున్నాయి. అవి పేరుకపోయే అప్పు కాదు. మనమే ఆదేశమిస్తుంటాము, ఈ ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టండి, ఈ సబ్‌స్టేషన్లు పెట్టమని చెబుతుంటాము. అది డైనమిక్ దాని క్రింద ఉంటుంది. అప్పు తీసుకుంటూ ఉంటారు, మళ్లీ సెటాఫ్ అవుతూ ఉంటుంది. వాళ్లకు బిల్ వస్తుంటే సెటాఫ్ అవుతూ ఉంటుంది. అది ప్రభుత్వం ఇచ్చే డబ్బులు కాదు, కంపెనీలు వాళ్లకు వాళ్లు నిర్వహించుకుంటాయి. ప్రతి సంవత్సరం ప్రతి డిస్కమ్‌కు ఇండియా మొత్తంలో ఉండేటువంటి day to day affair ఆటోమెటిక్‌గా జరగాల్సిందే. అది కూడా ప్రభుత్వానికి భారంగా ఉండదు. ఆ లోన్సను projects hypothecation అంటారు. ఆర్.ఇ.సి ఉంది, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది. Projects hypothecation క్రింద వాళ్లు ఇస్తుంటారు. బ్రాడ్ గ్యారంటీ మాత్రం ప్రభుత్వం ఇస్తుంటుంది. ఇవన్నీ జరుగుతుంటాయి.

యూపీఏ ప్రభుత్వం పది సంవత్సరాలలో మన రాష్ట్రానికి ఇచ్చిన నిధులకంటే కూడా, మా (బి.జె.పి.) ప్రభుత్వం ఎక్కువ డబ్బులు ఇచ్చిందని కిషన్‌రెడ్డిగారు అన్నారు. ఇందులో మీ గొప్పతనమేమీ లేదు. అసలు మీరిచ్చేదేమీ ఉండదు. మీరు ఇవ్వడటమంటూ ఉండదు, ఇక్కడ ఎవరో బిచ్చగాళ్లు తీసుకునేదంటూ ఉండదు. It is the legitimate and Constitutional right of all 29 States in the country. మీరు ఇచ్చేదేమి ఉండదు, ఎవరు ఇచ్చేదేమీ ఉండదు. నేను 2004వసంవత్సరంలో పార్లమెంటుకు వెళ్లాను. ఆ రోజు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.4లక్షల కోట్లు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సుమారు ఇరవై నాలుగున్నర లక్షల కోట్లు. ఎలాగైతే బడ్జెట్ పెరుగుతుంటుందో అలాగే States devolution పెరుగుతూ ఉంటుంది. It's Constitutional right. రాష్ట్రప్రభుత్వాల వాటా ఇమిడి ఉన్నది. దానికి 5 సంవత్సరాలకు ఒకసారి అపాయింట్ అయ్యే ఫైనాన్స్ కమిషన్లు, రెకమెండేషన్లు ఇస్తే దాన్ని కేంద్రప్రభుత్వం తీసుకొని డివాల్వ్ చేస్తుంది. అందులో ఏ మెహర్బానీ లేదు. But fact of the matter is, నేను గతంలో కూడా చెప్పాను. I want to put it on the record of the House. ఈ దేశాన్ని సాకేటటువంటి 7 రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం కూడా ఒకటి. We are not at the receiving end. భారతదేశాన్ని మొత్తం సాకుతున్నటువంటి 7 రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం కూడా ఒకటి. మన దగ్గర నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లిస్తున్న డబ్బు రూ.50వేల కోట్ల పైచిలుకు కాగా, తిరిగి మన రాష్ట్రానికి వచ్చేది రూ.24వేల కోట్లు మాత్రమే. It's a fact. అన్ని లెక్కలల్లో దొరుకుతాయి. ఇది నా కవిత్వం కాదు, ప్లాట్‌ఫామ్ స్పీచ్ కాదు. ఇది కేంద్రప్రభుత్వ డిపార్ట్‌మెంట్లు చెప్పే అకౌంట్ పరమైన లెక్కలు.

వారు ఇంకా రెండు మూడు విషయాల గురించి ప్రస్తావించారు. అవి కూడా కరెక్ట్ కాదు. Successive Governments' చిన్నస్థాయి ఉద్యోగులను చాలా నిర్లక్ష్యం చేశారు. వెట్టిచాకిరీ చేయించారు. వారు ఇంకో రకంగా నెగటివ్‌గా చెప్పబోయారు. నేను చెప్పేమాటను ఉద్యోగులంతా వింటున్నారు. పీఆర్సీ బకాయిల గురించి చెప్పారు. Yes, I want to place it on record. Very, very well paid employees ఈ దేశంలో ఎక్కడైనా ఉన్నారంటే, అది తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నారు తప్ప ఇంక ఎక్కడా లేరు. మీ బి.జే.పి. పాలిత 19 రాష్ట్రాల కంటే 19రెట్లు మెరుగైన జీతాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. మాకు శషబిషలు లేవు. మేము ఎప్పుడు చెప్పినా కఠినంగా, ఖచ్చితంగా, నిక్కచ్చిగా చెబుతాము. కిషన్‌రెడ్డిగారికి ఆ ఐడియా ఉండి ఉండదు. నేను ఉద్యోగుల సంఘాలతో పీఆర్సీ బకాయిల గురించి మాట్లాడినప్పుడు, వాళ్లకు నేను చెప్పిందేమిటంటే, మీరు డబ్బులు తీసుకొని ఇప్పుడు ఖర్చు పెడతారు. కాబట్టి మీరు మీ పెన్షన్‌లో యాడ్ చేసుకోండనే మాటను నేను చెప్పాను. వాళ్లు ముందు నాతో సరే అన్నారు. తర్వాత మళ్లీ బకాయిలు కావాలని మాట్లాడారు. Then we agreed. మన ఎంప్లాయిసే కదా అని చెప్పి Initially we agreed. చివరకు ప్యాకేజీ ఇచ్చే దాంట్లో యాడ్ చేయమని they agreed with me.

**12.30 మ.**

అధ్యక్షా, తరువాత వారు కావాలని కోరితే, విడతల వారీగా ఇస్తామని చెప్పాము. దానికి ఎన్ని విడతలైతే అన్ని విడతలు ఇస్తాము, తప్పేముంది. Is it wrong? ఈ విమర్శల ద్వారా మీకు లాభం జరగదు. అనేక దశాబ్దాలుగా వెట్టిచాకిరీ చేయించుకున్న ఈ రాష్ట్రంలో 2,38,068 మంది హోంగార్డులకు రూ.3వేల చొప్పున వేతనాలిచ్చారు. Today, we are giving Rs.20,000/-. Is it not correct? అంగన్‌వాడీ టీచర్లను బాండెడ్ లేబర్‌లాగా చూశారు. Today, we are giving Rs.10,500/- ఇండియాలో ఎక్కడా ఈ విధమైన వేతనాలివ్వడం లేదు. అంగన్ వాడీ, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కాంట్రాక్టు ఉద్యోగులెవరైనా కావచ్చు.

వీరందరికీ, ప్రతి సంవత్సరం అదనపు భారం రూ.1100 కోట్లు తెలంగాణ ప్రభుత్వం భరిస్తున్నది. మీకు లెక్కలు చూపిస్తాము. I place it on the Table of the House. గత ప్రభుత్వాలు వెట్టిచాకిరీ చేయించుకున్న హోంగార్డులకు మేము మంచి జీతాలిస్తున్నాము. అలాగే, ఆరోగ్య శాఖ మంత్రిగారు ఆరోగ్య కార్యకర్తలకు వేతనాలు పెంచాలని అన్నారు. We are also examining that aspect and definitely we will increase their salaries.

సభ్యులు కిషన్ రెడ్డిగారు అదేదో గొప్ప విషయం అయినట్టుగా సిపిఎస్ గురించి అడిగారు. సిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిందే భారతీయ జనతా పార్టీ. ఇందులో ఏమున్నదని మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాము? మీ ప్రభుత్వానికి సంబంధించిన కేంద్రమంత్రి గారే "రాష్ట్రం ఏదైనా చేద్దామంటే కూడా వారికి అధికారం లేదు." పార్లమెంట్‌లో సమాధానం ఇచ్చారు. గతంలో కమ్యూనిస్టు పార్టీలో ఉన్న ఒకటి, రెండు రాష్ట్రాలు they did not join the scheme. యూపిఏ ప్రభుత్వంలోనే సిపిఎస్ ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు సిపిఎస్ స్కీమ్‌లో చేరలేదు. కానీ, ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు సిపిఎస్ స్కీమ్‌లో జాయిన్ అయ్యారు. అయినా ఉద్యోగుల మీద మేము సానుభూతి చూపిస్తున్నాము. వారు ఒక అగ్రిమెంట్ మీద సిపిఎస్‌లో జాయిన్ అయ్యారు. వారు అక్కడ పనిచేస్తున్నారు. కొంత సర్వీస్ కూడా జరిగిపోయింది. ఒకవేళ చేయాలంటే ఏ విధంగా చేయాలి? దానికి ఒక పద్ధతి ఉంటుంది. పది సంవత్సరాల సర్వీస్ ఏమైపోవాలి? ఆ పది సంవత్సరాల సర్వీస్ యాడ్ అవుతుందా లేదా? వాటికి కొన్ని న్యాయపరమైన చిక్కులుంటాయి. It is not that మేము ఆలోచించడం లేదని కాదు. ఉద్యోగుల బాగోగుల గురించి మా ప్రభుత్వం ఆలోచించినంతగా భారతదేశంలో బహుశా ఏ ప్రభుత్వం ఆలోచన చేసి ఉండదు. I am the first man to say that we are going to be the employee friendly Government. అదే విధంగా మేము వ్యవహారం చేస్తున్నాము.

మీరు మొసలి కన్నీరు కారుస్తున్నారు, మీ మాదిరిగా మేము కాదు. ఆ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనేది మేము ఆలోచిస్తున్నాం, తప్పకుండా ఆ సమస్యను పరిష్కరిస్తాము. ఆ విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. దేశం ఏం అంటుంది, కేంద్ర ప్రభుత్వం ఏం అంటుంది? మేము ఏం చేయాలనే విషయంలో ఆలోచన చేస్తాము. నేను ఇంకా లోతుకు పోదలచుకోలేదు. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వ్యవసాయ శాఖ మంత్రిగారు నిన్న గాక మొన్న పార్లమెంటులో మాట్లాడుతూ, 52 శాతం వరకు రైతుల ఆత్మహత్యలు తెలంగాణ రాష్ట్రంలో తగ్గాయన్నారు. నేను చెప్పడం లేదు కదా! కేంద్ర మంత్రిగారే అధికారికంగా చెప్పారు. He placed it on record. The farmers suicide has enormously decreased by 52% in the State of Telangana. మహారాష్ట్రలో మీ ప్రభుత్వ పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. వీరయ్యగారూ, 3,500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్న గాలి మాటలు మాట్లాడడం మంచి పద్ధతి కాదు. ఆ విధంగా బయట మాట్లాడితే చెల్లుతుందేమో కానీ శాసనసభలో ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడటం కరెక్ట్ కాదు. 3,500 మంది రైతులు ఎక్కడ చనిపోయారు? రైతు ఆత్మహత్యల గురించి నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశించగా వారు రికార్డ్ చేస్తున్నారు. ఎక్కడ రైతు ఆత్మహత్యలు జరిగినా ఐదారు లక్షల రూపాయలు నష్టపరిహారంగా వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఇస్తున్నాము. ఇవన్నీ నిజాలు కావా?

దళితులకు మూడెకరాల భూమిని కేటాయించే విషయం గురించి నేను పదిసార్లు చెప్పాను, మళ్లీ ఇప్పుడు కూడా చెబుతున్నాను. టీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు, రాష్ట్రంలో దళితులకు, బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు మరే ఇతర వర్గాలకు చెందిన వారికి, ఇచ్చిన అసైన్డ్ భూమి ఏదైతే ఉందో, అటువంటి భూమి పూర్తి అశాస్త్రీయంగా ఉంది. ఒకరికి, పావు ఎకరం, ఒకరికి పది గుంటలు, ఒకరికి అరెకరం, మరొకరికి ఎకరం ఈ విధంగా ఇష్టం వచ్చినట్లు ఇచ్చేశారు. ఎన్నికల ప్రణాళికలో గానీ, ఉపన్యాసంలో గానీ చెప్పిందేమంటే, ఎంతమందికి వీలైతే అంతమందికి మేము మూడెకరాల భూమి కొనిస్తామని చెప్పాము. దాని మీద పెద్ద నోరు పెట్టుకున్న కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు 32 సంవత్సరాల్లో దళితులకు ల్యాండ్ పర్చేజ్ స్కీములో వారు పెట్టిన ఖర్చు రూ.92 కోట్లు. ఇంతకుముందే ఖర్చు పెట్టిన బడ్జెట్ రూ.556 కోట్లు. ఈ సంవత్సరం రూ.1500కోట్లు బడ్జెట్‌లో కేటాయించాము. మేము గింజుకుని మీదపడి ఇస్తామని చెప్పలేదు. అమెరికాకు వెళ్లిన వాళ్లు, హైదరాబాదులో సెటిల్ అయినవాళ్ల భూములు గ్రామాల్లో ఖాళీగా ఉంటున్నాయి. ఆ భూములను పడావు పెడుతున్నారు, మీరు ఆ భూమిని అమ్మకానికి పెట్టండి. మీకు మంచి మార్కెట్ రేట్ ఇస్తామని అడిగాము. చరిత్రలో ఎప్పుడూ లేనంత రేటుతో వీరయ్య గారికి ఖమ్మం జిల్లాలో ఎకరానికి దాదాపు ఆరేడు లక్షల రూపాయలు అవుతుందని చెపితే ఒక ఎకరానికి రూ.7లక్షలు పెట్టి భూములు కొనిచ్చాము. నీటి సౌకర్యం ఉంది, భూమి అచ్చుకట్టి ఉంది. వ్యవసాయం చేయడానికి పనికొస్తుందని కొనిస్తే, ఇప్పుడు రైతులు సంతోషంగా బ్రతుకుతున్నారు. మంత్రి హరీష్‌రావుగారు రైతుల దగ్గరికి వెళ్లినప్పుడు వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు కూడా దిగివచ్చారు. సంగారెడ్డి కలెక్టర్‌గారు, మంత్రిగారు, రైతులందరినీ పిలిచి మీరు నిజంగా వ్యవసాయం చేస్తున్నారా? మేము అనుకున్న

పర్పస్ నెరవేరిందా? వ్యవసాయాధారితంగా బ్రతుకుతున్న అర్హులైన దళితులకు మూడెకరాల భూమిని కొనిస్తున్నాము. ఎకరం భూమి ఉన్నవారికి రెండెకరాలు, ఎకరన్నర భూమి ఉన్నా, అతనికి ఇంకో ఎకరన్నర, రెండెకరాల భూమి ఉన్న అతనికి ఇంకో ఎకరం కొనిస్తామని చెప్పాము. ఆ విధంగా దాదాపు 13 వేల ఎకరాల భూములను 5వేల మంది దళిత కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. అసైన్మెంట్ ఉద్దేశం ఏమిటంటే, ఆ కుటుంబానికి ఎకనామిక్ యూనిట్ కావాలి. ఆ పని కావడంలేదు. The purpose was defeated. అందువల్ల ఐదు వేల కుటుంబాలు రిహాబిలిటేట్ అయినా we are very happy. భూమిని సాగుచేసి బ్రతుకుతున్నారు. వారు రైతులు అయిపోయారు. ఈ మాటలు వింటున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల కోసం ప్రవేశపెట్టింది కాదు. ఇది నిరంతర ప్రక్రియ, ఏ విధంగా భూమి లభిస్తే, ఆ విధంగా కొనుక్కుంటూ రైతులకు పంపిణీ చేస్తాము. అది ఎంతమందికి వచ్చినా సరే ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. మనకు సబ్‌ప్లాన్ ఉంది, పుష్కలంగా నిధులున్నాయి. వాటన్నింటిని కూడా ఇస్తాము.

అదేవిధంగా, కరీంనగర్ లండన్ కాలేదు, వరంగల్ సింగపూర్ కాలేదని సభ్యులు కిషన్‌రెడ్డి గారు అన్నారు. వరంగల్‌ను సింగపూర్ చేస్తామని ఎవరు చెప్పారండి? కిషన్ రెడ్డిగారికి కలొచ్చిందా! మేము చెప్పనివి, మేము అననివి, ఇవన్నీ ఎట్లబడితే అట్ల చెబుతామంటే సరికాదు. కరీంనగర్ లండన్ అవుతుంది. కరీంనగర్ లండన్ అవడం మీరే చూస్తారు, కిషన్ రెడ్డిగారూ తొందరెందుకు పడుతున్నారు? మేము చెప్పిందేమంటే, అక్కడ ఐదొందల కోట్ల రూపాయలతో, లోయర్ మానేరు డ్యాం కింద బ్రహ్మాండమైన, సుందరీకరణ కార్యక్రమాన్ని ఆర్థికమంత్రిగారి జిల్లాలో లోయర్ మానేరు నుండి మానేరు నది గోదావరితో జాయిన్ అయ్యేచోట చేస్తామనీ 90 కిలోమీటర్ల మానేరు నది మీద బ్రహ్మాండమైన చెక్‌డ్యాంను నిర్మించడానికి మంత్రిగారు నిధులు మంజూరు చేయించారు. కొన్ని నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కరీంనగర్ పట్టణానికి రూ.500 కోట్లతో ఒక టూరిజం ప్యాకేజ్ ఇచ్చాము. నేను ఏం చెప్పానంటే, ఈ లోయర్ మానేరు డ్యాం కాళేశ్వరం ప్రాజెక్టుకు కనెక్ట్ అయిన తరువాత, 365 రోజుల పాటు నీటితో కళకళలాడుతూ ఉంటుంది. అప్పుడు ఈ నది 90 కిలోమీటర్ల వరకు లైవ్‌గా ఉంటుంది. లండన్‌లో థేమ్స్‌నది ఏ విధంగా ప్రవహిస్తుందో, ఆ విధంగానే కరీంనగర్‌లో పరిస్థితి వస్తుంది. నదికి ఇటువైపు, అటువైపు అద్భుతమైన ఆకాశహర్మ్యాలు వస్తాయని చెప్పాను. అదొక పాజిటివ్ డైరెక్షన్. అలాంటి డ్రీమ్ ఉంటుంది తప్ప, సాడిస్టిక్‌గా, దరిద్రంగా అన్నానా?

సున్నం రాజయ్య గారు చాలా పెద్ద, పెద్ద విషయాలు మాట్లాడారు. 15 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇవ్వాలని అన్నారు. ఆయన నియోజకవర్గంలో కొంత భాగం ఆంధ్ర పరిధిలోకి పోయింది. మిగిలింది చాలా చిన్నది. ఇచ్చింది కూడా కట్టలేదు. పశ్చిమబెంగాల్‌కు ఏడెనిమిది సంవత్సరాల కింద వెళ్లాను, ఆ తరువాత మళ్లీ ఈ మధ్యనే అక్కడి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గారిని కలవడానికి వెళ్లినప్పుడు చాలా బాధ పడ్డాను. సీపీఎమ్ పరిపాలనలో ఆ రాష్ట్రం ఎటువంటి దుస్థితికి వెళ్లిందంటే, ఈ నగరాన్ని చూడబుద్ధి కావడం లేదు. నగర పరిస్థితి చాలా దారుణంగా ఉంది అని మమతా బెనర్జీగారు ముఖ్యమంత్రి అయిన తరువాత అన్నారు. నగరం గొప్పగా కనపడాలని ఎవరైనా కోరుకుంటారు కదా! కలకత్తా మున్సిపల్ కార్పోరేషన్‌కు ఆర్డర్ ఇచ్చి "ప్రజలారా, మన నగరం ఇంత దరిద్రంగా ఉండకూడదు. ఎవరైతే ఇంటికి రంగు వేసుకుంటారో వారికి మూడు నెలలు ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇస్తామని" ఇచ్చారు. గత ఏడు సంవత్సరాల కిందట చూసిన కలకత్తాకు, ఇప్పుడు చూస్తున్న కలకత్తాకు పోలిక లేనంత బ్రహ్మాండంగా కనబడుతోంది.

**12.40 మ.** కలకత్తాలో బ్రహ్మాండమైన flyovers, colours చూసి నాతో వచ్చిన IAS అధికారులు Sir Kolkata is also growing now అని సంతోషం వ్యక్తం చేశారు. వారి పరిపాలనలో 35 సంవత్సరాలు అంతగా ధ్వంసమై ఇప్పుడు ప్రాణం పోసుకుంటుంటే వారేమో ఇక్కడ పెద్ద పెద్ద మాటలు చెబుతున్నందున ఆలోచన చేసుకోవాల్సింది వారే అని తెలియజేస్తున్నాను. సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, మైనార్టీ వెల్ఫేర్ కోసం రూ.800 కోట్లు కేటాయించారని చెప్పిన విషయం సరైనది కాదు. నాకు తెలిసినంత వరకు ఈ సంవత్సరం రూ.1000 కోట్లకు పైగా రిలీజ్ అయ్యాయి, దాదాపు మరో రూ. 150 కోట్లు నెలాఖరు వరకు రిలీజ్ అవుతాయి. కిషన్ రెడ్డి గారు చెప్పిన విధంగా అకౌంట్స్ ఉండవని సభ్యులకి తెలియజేస్తున్నాను. మీరు భవిష్యత్తులో పెద్ద నాయకులు కావాలని నేను మొన్ననే కోరుకున్నాను. అకౌంట్స్ అన్నీ ప్రొవిజనల్ అకౌంట్స్. ఒక ఆర్థిక సంవత్సరం పూర్తైన తర్వాత అన్ని రాష్ట్రాల నుంచి అకౌంట్స్ తెప్పించి దాదాపు నాలుగు లేదా ఐదు నెలల తర్వాత CAG final report ఇస్తారు. ప్రతి నెలా ఇచ్చేవి సరిగ్గా ఉండవు వాటిని ప్రొవిజనల్ రిపోర్ట్స్ అంటారు. Natural calamities వచ్చినా, కేంద్రం కొత్త ఇనిషియేటివ్ తీసుకున్నా, ఒక కొత్త పథకం వచ్చినా, రకరకాల కారణాలవల్ల ప్రొవిజనల్ రిపోర్ట్ మారుతుంది. ప్రొవిజనల్ రిపోర్ట్ కరెక్ట్‌కాదు. అదేవిధంగా, ఓట్లు ఆకర్షించే పథకాలకు ఖర్చు చేస్తున్నారని సభ్యులు కిషన్ రెడ్డిగారు అన్నారు. గ్యారంటీగా అదే చేస్తాము. మాదీ రాజకీయ పార్టీ కాబట్టి ఖచ్చితంగా ఆకర్షించాలి. మీరు కేంద్రంలో ఏమిచేస్తున్నారు? ఆవిధంగా చేయడమే మన పని. అందులో శషభిషలు అవసరం లేదు. రాజకీయ పార్టీ ఖచ్చితంగా ఓట్లను ఆకర్షించాలి. That is the real meaning of democracy. మీరు అంతవరకే ఉన్నదని అనుకున్నందున ఆర్థిక మంత్రిగారు

Capital expenditure ఉందని కరెక్ట్‌గా చెప్పారు. మీరు ఒక్క పార్శ్యంలోనే చూస్తున్నారని, రెండవ పార్శ్యంలో కూడా చూడమని మీకు ఆర్థిక మంత్రిగారు చెప్పిన విషయాన్ని ఛేంబర్‌లో ఉండి నేను విన్నాను. ఓట్లు ఆకర్షించకపోతే, ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకి అర్థమేముంది? ఆ hyprocrisy ఎందుకు? వాస్తవంగా అన్నీ రాజకీయ పార్టీలు చేసేది అదే పని. Otherwise, there is no meaning in it. ఎక్కువ శాతం ప్రజలతో మంచిగా ప్రవర్తించి, ప్రజల సంక్షేమం చూసి, వారు కోరే అభివృద్ధి పనులను ఎవరు ఎక్కువ శాతం చేసి ప్రజలను ఆకర్షిస్తారో వారికే ఓట్లేస్తారు. ఆకర్షించవద్దంటే అర్థమేలేదు. ప్రజలను ఆకర్షించపోతే వికర్షిస్తారా? ఈవిధమైన వాదన నాకు అర్థం కాలేదు. తమ ద్వారా గౌరవ సభ్యులకు, తద్వారా ప్రజలకు గతంలోనూ చెప్పాను, మళ్లీ కూడా చెబుతున్నాను. ఇంకా ఎలక్షన్స్ రావడానికి ఒక సంవత్సరం ఉంది కానీ, ప్రభుత్వం యొక్క ఆలోచనా సరళి మేము పెట్టే బడ్జెట్‌లు ప్రతిఫలిస్తున్నందున ఐదు సంవత్సరాల పీరియడ్ గురించి నేను మాట్లాడుతున్నాను. ఖర్చుచేయడానికి ఇంకో 12 నెలల కాలం ఉన్నప్పటికీ, బడ్జెట్ పెట్టినందున గత నాలుగు సంవత్సరాలు ఏం చేశామో ఈ సంవత్సరం ఏం చేయబోతున్నామో, ప్రజల ముందు పెట్టేశాము. టిఆర్ఎస్ పార్టీ, టిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క ఆలోచన విధానం, ఐదు సంవత్సరాల ఆర్థిక ప్రణాళికా ఏమిటనేది ప్రజలకు ముందు వచ్చేసింది. అందులో ఎంత మంచి, ఎంత చెడు అనేది ప్రజలు నిర్ణయిస్తారు. కానీ, చెప్పడం మా బాధ్యత. ఈ రోజు ఉన్న తెలంగాణ రాష్ట్రం గతంలో ఎప్పుడు లేదు. గతంలో హైదరాబాద్ స్టేట్ పేరిట తెలంగాణ వుంది. కానీ, అది different composition కొన్ని కన్నడ, మరాఠీ ప్రాంతాలు మనతో ఉండేవి. But, this kind of Telangana was never there before. ఈ తెలంగాణానే ఫజల్ అలీ గారు రికమండ్ చేశారు. కానీ, ఎందుకో ఆనాడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణని ఇవ్వలేదు. మధ్యలో పోరాటాలు చేయగ అప్పుడు రాలేదు, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. గతంలో ఈ రాష్ట్రం లేనందున ఈ రాష్ట్రం ఏర్పడిన నాడు ఆర్థిక ప్రతిపాదిక లేదు, ఏం జరుగుతుందో తెలియదు. కళ్యాణ లక్ష్మీ లాంటి మంచి పథకం ప్రవేశ పెట్టడానికి మంత్రి వర్గంలో గంట, రెండు గంటల పాటు ఆలోచించాము, అంత డబ్బు ఇవ్వ గల్గుతామో లేదో అని తర్జనభర్జన పడ్డాము, చాలా భయ పడ్డాం. మన రాష్ట్రం నెగిటివ్ క్యారెక్టరా? పాజిటివ్ క్యారెక్టరా అని కళ్యాణ లక్ష్మి పథకం పెట్టడానికి భయపడ్డాం. అందుకనే దాన్ని ఎస్సీ, ఎస్టీ వారితోనే ప్రారంభించాము. డబ్బులు వస్తాయా, రావా అని ఆ రోజు భయపడ్డాము. ఒక ప్రక్క కొత్త రాష్ట్రం అంతకుముందు రాష్ట్రంగా లేము. సమైక్య రాష్ట్రంలో పది నెలల కాలానికి ఓట్ ఆన్ అకౌంట్ పెట్టి వారు వెళ్లారు. అంతకు ముందు మూడు నెలల పాటు రాష్ట్రపతి పాలన సాగింది. ఏమి జరుగుతుందో తెలియని ఒక రకమైన అనిశ్చితి, రెండవ వైపు కేంద్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎన్డీఏతో కాకుండా బి.జె.పి కి స్వయంగా మెజారిటి వచ్చింది. వాళ్లు కొత్తగా అధికారం చేపట్టినందున వారి వైఖరి, వారి ట్రెండ్స్, వారు ఏం ఆలోచిస్తారో, వాళ్లస్కీములు ఎలావుంటాయో కూడా తెలియదు. ఇటువంటి అనిశ్చితిలో వీళ్లు 51వేల రూపాయలు ఇస్తారా అని మాట్లాడారు, కొంత మంది నవ్వుకున్నారు. ట్రెండ్స్ ఎలా వుంటాయో తెలియదు. రాష్ట్రవృద్ధి వుంటుందా, deficit, surplus గురించి తెలియదు. అటువంటి పరిస్థితుల్లో ఒకటికి పదిసార్లు ఆలోచించి అడుగు వేయాల్సివచ్చింది. ఆరోజు ఉన్నంతలో, మన తెలంగాణ ముద్దుబిడ్డ, కరీంనగర్ జిల్లా వాసి, చొప్పదండి ప్రాంతంలోని గ్రామస్థుడు మన ప్రభుత్వ ఆర్థిక సలహాదారు, ప్రొఫెసర్ జి.ఆర్. రెడ్డి గారు ఈ ప్రభుత్వానికి అందించిన సహాయం, చేసిన సేవా చాలా గొప్పది. He is an Advisor to the Finance Commission of India and he is also a great economic personality ఆయన మన తెలంగాణ ముద్దు బిడ్డకావడం మన అదృష్టం. జి.ఆర్. రెడ్డిగారిని ఇప్పుడు Election Commissioner గా మనమే నియమించుకున్నాము. అప్పుడు ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్న నాగిరెడ్డి గారు ఇప్పుడు మన ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్న రామకృష్ణా రావు గారు వీరు రాత్రులు మూడు గంటల దాకా నిద్రపోకుండా ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకొని, అనేక సమావేశాలు నిర్వహించి, పది జిల్లాల పాత లెక్కలు తీయడం, వాటి రెవెన్యూ, ఖర్చు అర్థంకాని స్థితిలో ప్రయాణం ప్రారంభమైందనేది వాస్తవము. ఐదవ సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టినందున ఈ విషయాలన్నింటి చెప్పడం నా బాధ్యత. తెలంగాణ రాష్ట్రం సాధించే ఉద్యమ సమయంలో కావచ్చు, రాష్ట్రం ఏర్పడిన తరువాత కావచ్చు, తెలంగాణ అంటే ఇతర పార్టీలకు రాజకీయ గేమ్. For TRS it is a task. నాటి నుంచి నేటి వరకు మేము రాష్ట్ర సాధన సందర్భంలో ఏ ఉద్యమస్ఫూర్తితోనైతే, టాస్క్ గా తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సంపాధించుకున్నామో, తెలంగాణ వచ్చిన తరువాత కూడా ఒక టాస్క్ క్రింద తీసుకొని పని చేశాం, పని చేస్తున్నాము. దాన్ని ప్రజలు కూడా హర్షిస్తున్నారు. ఉప ఎన్నికల్లో మాకు వస్తున్న విజయాలే గీటు రాళ్లుగా తీసుకుంటున్నాము. సర్వేల గురించి మనం తరువాత మాట్లాడుదాము. ఖచ్చితంగా భగవంతుని దయవల్ల, జి.ఆర్. రెడ్డి గారు చేసిన సూచనలు, సలహా సంప్రదింపుల వల్ల మేము మొదలుపెట్టిన ప్రయాణం ఫలించింది. జి.ఆర్. రెడ్డిగారు చేసిన డ్రాఫ్ట్ తీసుకొని Finance Commission of India వారి దగ్గరకు వెళ్తే, మీరు ఇంత మంచి లెక్క తీసి, ఎప్పుడో పదేళ్ల నుంచి రాష్ట్రం ఉన్నట్టు చెప్పారని వాళ్లు హర్షించారు. ఏ.పి. రాష్ట్ర కేడర్‌లో ఉండే పెద్దలు ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి గారు "రాష్ట్రం ఏర్పడిన రెండేళ్లలోనే బాగా తిప్పలుపడ్డారని" నన్ను, జి.ఆర్.

రెడ్డిగారిని, అప్పటి మన చీఫ్ సెక్రటరీ గారిని అభినందించారు. అలా జి.ఆర్. రెడ్డిగారి సలహా బాగా పనికొచ్చింది. తద్వారా బడ్జెట్ రూపకల్పన చేసుకున్నాం. భగవంతుని దయ, ప్రజల సహకారంతో అద్భుతమైన గ్రోత్ మన రాష్ట్రానికి వచ్చింది. ఒక వ్యక్తిగా నా కల నేరవేరినందుకు చాలా గర్వపడుతున్నాను, సంతోషిస్తున్నాను. ఏ విషయంలో చూసిన మనం అగ్రభాగంలో ఉన్నాము. National average తీసుకున్న, National per capita తీసుకున్నా ఏ రాష్ట్రంతో పోల్చుకున్నా ఇండియాలో తెలంగాణ నెం.1, 2 స్థానంలో ఉందని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. The Government of India per capita income is Rs.1,12,764 for the year 2017-18, whereas today, the Telangana per capita Income is Rs.1,75,534. So, the Telangana per capita is much higher than the National per capita అని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను.

12.50 ప. Telangana State per capita income is much higher than the National per capita infome అని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. అంతకు ముందు దుర్మార్గమైన పాలన ఉండి, ఏ రంగంలో కూడా తెలంగాణకు సరిగ్గా నిధులు ఖర్చుపెట్టలేదు, ఏమీ చెయ్యలేదు. మనం చాలా రకాలుగా దెబ్బతిన్నాము. 2013-14వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ముందు సంవత్సరంలో, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జి.ఎస్.డి.పి వృద్ధిరేటు 13 శాతం కాగా, తెలంగాణ జి.యస్.డి.పి వృద్ధి రేటు12.4 శాతం మాత్రమే ఉండేది. 2013-14వ సంవత్సరంలో నేషనల్ జి.డి.పి రేటుతో పోలిస్తే తెలంగాణ జి.యస్.డి.పి తక్కువగా ఉంది. ఈ విషయం మిత్రులకు తెలియాలని చెబుతున్నాను. జి.డి.పి అంటే Gross Domestic Product అని, జి.డి.పి అంటే Gross State Domestic Product అని స్టేట్ లెవల్లో అంటారు. అది జాతీయ స్థాయిలో 12.4 శాతం మాత్రమే ఉండగా, దేశంలో జి.డి.పి 13 శాతం ఉంది. 2017-18వ సంవత్సరంలో దేశం యొక్క జి.డి.పి, రాష్ట్రం యొక్క జి.యస్.డి.పితో పోలిస్తే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెవల్లో 9.8 శాతం ఉండగా, రాష్ట్రం యొక్క జి.యస్.డి.పి 14.1 శాతం ఉంది.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

Per Capita Income మరియు జి.యస్.డి.పిలో మనం పెరిగాము. నేను చెబుతన్నటువంటి ఈ ఫిగర్స్ ఏవైతే ఉన్నాయో ఇవి ఎవరి కవిత్వమో కాదు. కేంద్ర ప్రభుత్వంలో స్టాటిస్టికల్ మినిస్ట్రీ అని ఒక డిపార్ట్‌మెంట్ ఉంది. దానిని Central Statistical Organization (CSO) అని అంటారు. ఇది పబ్లిక్ డాక్యుమెంటు ఇంట్రెస్ట్ ఉన్న గౌరవ సభ్యులు ఎవరైనా నెట్‌లో CSO అని కొట్టి చూడవచ్చు. It is very much available in the internet and the interested people can browse it. అన్ని రాష్ట్రాలకు సంబంధించిన గణాంకాలు ప్రకటించే సంస్థ Central Statistical Organization, Ministry of Statistics, Government of India. ఈ లెక్కలన్నీ CSO వారు ఇచ్చిన లెక్కలు, కావాలంటే ఎవరైనా బయటకు వెళ్లి డౌన్‌లోడ్ చేసుకొని చూడటానికి ఎటువంటి ఇబ్బంది లేదు. Today, 2017-18 Country's GDP was 9.8%, 2017-18 తెలంగాణ జి.యస్.డి.పి 14.81 శాతం అంటే, per capita income, జి.యస్.డి.పి చూసినా మనం పెరిగాము.

పారిశ్రామిక రంగంలో 2013-14వ సంవత్సరంలో అభివృద్ధి మైనస్ 0.8 శాతంగా ఉంది. 2017-18వ సంవత్సరం వచ్చేసరికి పారిశ్రామిక వృద్ధి రేటులో 5.6 శాతం ప్లస్‌లో ఉన్నాము. ఉన్న మైనస్‌ను అధిగమించి అంటే మైనస్ నుంచి పాజిటివ్‌లోకి వచ్చాము. ఇలాంటి ఎన్నో ఫిగర్స్ నా దగ్గర ఉన్నాయి. అన్ని అంశాల గురించి లోతుకు పోదలచుకోలేదు. Growth indicators చాలా ఉన్నాయి. హైదరాబాద్ ఏమైపోతుంది, తెలంగాణ ఏమైపోతుంది అని తెలుసుకోవటం చాలా ముఖ్యం.

ఈ మధ్యనే నేను GMR Airport కు వెళ్లాను. ట్యాక్సులు తగ్గించారని ఇంతకు ముందు సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పారు. What is going to be the impact on that reduction of the Commercial Tax అని కూడా అక్బరుద్దీన్ ఒవైసీ గారు వారి స్పీచ్‌లో చెప్పారు. Yes, we have reduced it and it is first of its kind. ఢిల్లీలో ఉన్న ఎయిర్ పోర్టులో కేవలం హోటల్స్ పెట్టారు. మన దగ్గర Multi theme diversity first of its kind in India. దాని కోసం మొన్ననే I have also laid the foundation stone. ఇప్పటికి జి.యం.ఆర్ హైదరాబాద్ ఎయిర్ పోర్టులో రెండు రన్‌వేస్ ఉండగా, మనం ఒకటే వాడుతున్నాం. ఎంత అద్భుతమైన అభివృద్ధి అంటే, 2014వ సంవత్సరంలో తెలంగాణ ఏర్పడే నాటికి కొంత మంది శాపాలు పెట్టారు. ఆనాటి సమైక్య పాలకులు కావచ్చు, కొంత మంది ఇతరులు కావచ్చు, తెలంగాణ రాష్ట్రానికి ఏమీ ఉండదు, ఆగమైపోతారని మాట్లాడారు. కానీ, 2014వ సంవత్సరంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చి పోయే విమానాలు, టేకాఫ్స్ కలిపితే మొత్తం 256 విమానాలను మాత్రమే హ్యాండిల్ చేసింది. In the year 2014 it was only 256 per day. Today, శంషాబాద్ ఎయిర్ పోర్టు హ్యాండిల్ చేసే విమానాల సంఖ్య 506 per day. రోజుకు 506 విమానాలు దిగుతాయి, టేకాఫ్ అవుతాయి.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

ఇది నేను సొంతంగా చెప్పే కవిత్వం కాదు, Government of India, as per the Ministry of Civil Aviation Statistics ప్రకారం 99 శాతం వృద్ధి చెందింది. హైదరాబాద్ సిటీ బాగుందా? చెడిపోయిందా? మూసీ కంపు మురిగిందా, ఉన్నదా అనేది కిషన్‌రెడ్డిగారు ఆలోచించాలి. విమానాల రాకపోకల విషయంలో శంషాబాద్ విమానాశ్రయం దేశంలో నాలుగో స్థానంలో ఉన్నది. 2014వ సంవత్సరంలో హైదరాబాద్‌లో ఉన్న Air Traffic 8.7 మిలియన్స్. The Air traffic in Hyderabad was 8.7 Millions in the year 2014. Today Air traffic in Hyderabad is around 18 Millions. Definitely, this is an improvement by 109 %. ఇది మన ఇంప్రూవ్‌మెంట్. హైదరాబాదు బాగుంటే వస్తారా, చెడ్డగా ఉంటే వస్తారా, వ్యాపారానికి వస్తారా, ఏమి చేయడానికి వస్తారు? These statistics are very much available in the internet for public domain. ఇది తెలుసుకోవాలంటే Ministry of Civil Aviation siteలో దొరుకుతుంది. ఇది ఎవరూ చెప్పే స్టోరీలు కావు. కలకత్తాతో సమానంగా 5వ స్థానంలో మనం ఉన్నాము. అంటే ఎవరైనా బాగలేకపోతే రమ్మన్నా వస్తారా ? ఇంప్రూవ్‌మెంట్ వస్తుందా? ఈ రెండో రన్‌వేను కూడా స్టార్ట్ చేస్తే we have a capacity of handling 35 Million అంటే 3.5 కోట్ల ప్యాసింజర్స్‌ను హ్యాండిల్ చేసే కెపాసిటి మనకు ఉంది. దానికి పార్‌లల్‌గా ఇంకో 2 మిలియన్ ప్యాసింజర్లు దాటితే, దీనిని శంకుస్థాపన చేసినటువంటి కార్యక్రమాలు మొదలయ్యి ఇంకో రెండు రన్‌వేస్ వస్తాయి. మధ్యలో ఉన్న టర్మినల్ పెరిగి మిర్రర్ ఇమేజ్, ఒక సైడ్ ఎయిర్‌పోర్టుకి ఎలా ఇందో, రెండో ప్రక్క కూడా అలాగే వస్తుంది. పెద్దఎత్తున దాదాపు 6000 ఎకరాల భూమిని సేకరించడం జరిగింది. When it comes 70 Million passengers can be handled by the Shamshabad Airport with four runways. అంటే అద్భుతమైన ప్రగతికి దోహదపడే నగరం మన హైదరాబాదు నగరం, మన తెలంగాణ రాష్ట్రం. In the Air service quality, Shamshabad Airport stood No.1 in the entire world. ఎయిర్ సర్వీసెస్ క్వాలిటీని ప్రొవైడ్ చేయడంలో మన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోనే నెం.1, రెండవ స్థానంలో మలేషియా ఉండగా, మూడవ స్థానంలో హోవర్డ్ అని చైనా ఎయిర్‌పోర్ట్ ఉంది. ఇది పోను పెద్ద లాంగ్ డిస్టెన్స్ కాకపోయినా, మనది చిన్న రాష్ట్రమైనా రకరకాల అవసరాల దృష్ట్యా కొన్ని ఎయిర్ స్ట్రిప్స్ అవసరమున్నాయి. సెంట్రల్ గవర్నమెంట్ ఒక స్కీమ్‌ను పెట్టింది. దాని ప్రకారంగా మన హైదరాబాదులో దుండిగల్, హకీమ్‌పేట్, బేగంపేట్ మరియు శంషాబాద్ ఎయిర్‌పోర్టులు ఉన్నాయి. దీనితోపాటు నిజాం కాలం నాటి చిన్న రన్‌వే ఉంది. దాన్ని నాదర్‌గుల్ ఫ్లైయింగ్ క్లబ్ వాళ్లు వాడుతున్నారు. మనకు ఈస్ట్ సైడ్ గన్నవరం ఎయిర్‌పోర్ట్ ఉంది కనుక అక్కడ నుంచి సర్వీసెస్ వాడుకోవచ్చు. పశ్చిమం సైడ్ బీదర్, గుల్‌బర్గా, కొంచెం కార్నర్‌కు పోతే నాందేడ్ ఎయిర్‌పోర్ట్స్ ఉన్నాయి, వాటి సర్వీసెస్‌ను కూడా మనం తీసుకోవచ్చు. మనకు లేనటువంటివి, మనకు అవసరమైనటువంటివి మూడు, నాలుగు చోట్ల అవసరం ఉన్నాయి. ఆరు చోట్ల ఎయిర్ స్ట్రిప్స్ కట్టేవి ఉన్నాయి. తెలంగాణ ధనిక రాష్ట్రం కాబట్టి ఆ దిశగా ముందుకు వెడుతున్నాము. మనకు మూడు చోట్ల అంటే వరంగల్‌లోని మామూరులో రెండవ వరల్డ్ వార్ నాటి ఎయిర్ పోర్టు ఉంది. 757 ఎకరాల జాగా ఉంది, దాన్ని ఎయిర్ స్ట్రిప్‌గా మార్చి ఫ్లైట్ దిగేటటువంటి ఏర్పాటు త్వరలోనే చేయబోతున్నాం.

అదే విధంగా బసంత్ నగర్, పెద్దపలిలో 267 ఎకరాలు ఉంది, అది ఒకప్పుడు టాటా, బిర్లా వాళ్లకు ఇచ్చాము. దాన్ని పోజిషన్ రెజ్యూమ్ కూడా చేసుకున్నాం. ఇప్పుడు ప్రభుత్వ పొసెషన్‌లో ఉంది. అక్కడ కూడా ఎయిర్ స్ట్రిప్ ఆపరేట్ చేసే ప్రయత్నాలు చేస్తున్నాము, ఇది పెద్దపల్లి జిల్లా క్రిందకు వస్తుంది. నిజామాబాద్ జిల్లాలోని, జక్‌రాన్‌పల్లి, రూరల్ నిజామాబాద్ నియోజకవర్గంలో 850 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దాన్ని కూడా రిజర్వ్ చేసి పెట్టాము. అక్కడ కూడా ఎయిర్ స్ట్రిప్ తెస్తున్నాము. అదిలాబాద్ టౌన్ ప్రక్కనే 350-400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ మధ్యనే నేను హెలికాప్టర్‌లో వెళ్లినప్పుడు అక్కడే ల్యాండ్ కావడం జరిగింది. దాన్ని ఇప్పుడు హెలిపోర్ట్ అంటున్నారు. అక్కడి జిల్లా కలెక్టర్‌కు కూడా ఆదేశాలు ఇచ్చాము. దాన్ని వారు క్లీన్ చేపిస్తున్నారు. అక్కడ కూడా ఒక ఎయిర్ స్ట్రిప్ తీసుకురాబోతున్నాము.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

అదే విధంగా మనకు మహబుబ్‌నగర్ జిల్లా అడ్డాకుల దగ్గర ఒక ఎయిర్ స్ట్రిప్ రావాల్సిన అవసరముంది. నాగార్జున సాగర్ దగ్గర ఉన్నది ఆంధ్రా ప్రాంతానికి వెళ్లింది, దానికి దగ్గర్లోనే ఒక ఎయిర్ స్ట్రిప్ ఆల్‌రెడీ ఉన్నది.దానిని గతంలో నెహ్రూ గారు వచ్చినప్పుడు కట్టారు. దాన్ని మనం వినియోగం చేసుకోవచ్చు. అదే విధంగా అడ్డాకులలో ఒక ఎయిర్ స్ట్రిప్ రావాల్సిన అవసరమున్నది. ఇంకో దూర, మారుమూల ప్రాంతమైన కొత్తగూడెంలో కూడా ఎయిర్ స్ట్రిప్ రావాల్సిన అవసరముంది. దీని కోసం కూడా ప్రయత్నం చేస్తున్నాం. This is the vision of the Government of Telangana. తెలంగాణలో చిన్న, చిన్నవి ఉన్నాయి అని కాకుండా, భవిష్యత్తులో తెలంగాణ ఎలా ఉండాలి, ఎటువంటి ఆవిష్కరణ జరగాలి, ఎయిర్, రైల్, మెట్రోలో ఎక్కడ ఉన్నామనే విషయాలు అన్ని కూడా మననం జరుగుతున్నాయి. ఏదో ఆషామాషీకో, తమాషాకో జరగడం లేదు. ఇవన్నీ ప్రజలకు తెలవాలని నేను చెబుతున్నాను. ఈ ప్రయత్నం

కూడా చేస్తున్నాం. గత 60 సంవత్సరాల్లో తెలంగాణను ఎవరూ పట్టించుకోలేదు, ఈ విధంగా ఎవరు ప్రతిపాదించలేదు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎంత కిక్కిరిసిపోయి ఉంటుందో మనకు తెలుసు. కేంద్ర రైల్వే శాఖామంత్రి సురేష్‌ప్రభు గారు మంత్రిగా ఉన్నప్పుడు దాని కోసం కూడా రెండు ప్రతిపాదనలు పెట్టాము.

1.00 మ. దాని గురించి నేను రిక్వస్ట్ చేస్తేనే వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ప్రయత్నాలు జరుగుతున్నాయి. వారు కొద్దిపాటి స్థలం అడుగుతున్నారు. అక్కడ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి సంబంధించిన స్థలం ఉంది. ఆ స్థలం అడిగాము. 10-12 ప్లాట్‌ఫార్మ్‌స్‌తో చర్లపల్లి స్టేషన్‌ని అభివృద్ధి చేయాలనుకుంటున్నాము. ఎట్లా అయితే ఢిల్లీలో నిజాముద్దీన్ స్టేషన్‌ని పెట్టి న్యూఢిల్లీ ట్రాఫిక్‌ను తగ్గించారో అదే విధంగా చేయాలని, మన చర్లపల్లిలో రైల్వే టెర్మినల్ గురించి ప్రయత్నం చేస్తున్నాము. డబ్బులు కూడా శాంక్షన్ అయ్యాయి. టెండర్లు కూడా పిలుస్తున్నారు. అది మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోకి వస్తుంది. సంబంధిత ఎంపీ గారు ప్రయత్నం చేస్తున్నారు. రైల్ కార్గోను హ్యాండిల్ చేయడానికి, నాగులపల్లిలో మాల్గాడీలను ఆపడానికి టెర్మినల్‌ను అడిగాము. అక్కడ కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. పర్‌కాపిటాకి సంబంధించి అంతకు ముందు చాలా ఘోరంగా ఉండేది. ఈ విషయంలో దేశం మొత్తం మనల్ని పరిహాసం చేసింది. ఒక ముఖ్యమంత్రి అయితే, తెలంగాణ అంధకారం అవుతుందని కర్ర పట్టుకొని చూపించారు. అది పటాపంచలు చేసాము. ఇవన్నీ డెవలప్‌మెంట్ ఇండికేటర్స్, అధ్యక్షా. These are all developmental indicators and these are all Central Statistical Organization figures. తెలంగాణలో తలసరి విద్యుత్ వినియోగం 2014 లో 1283 యూనిట్లు, అధ్యక్షా. Today it is 1507 units. జాతీయ సగటు రేటు 1122 యూనిట్లు ఉంటే, మన సగటు రేటు 1057 యూనిట్లు ఉంది అధ్యక్షా. పర్‌క్యాపిటాకి సంబంధించి పవర్ యుటిలైజేషన్‌లో కూడా, we have crossed the National average. దేశం కంటే మనం ముందున్నామని తెలియజేస్తున్నాను. వ్యవసాయ వృద్ధి రేటు 2013-14 లో నాలుగు శాతం ఉండేది. 2017-18 లో ఏడు శాతం ఉండేది. ఇది కూడా పెరిగింది. ఇది నా కవిత్వం కాదు. సేమ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి సంబంధించి స్టాటిస్టికల్ డిపార్ట్‌మెంట్ రిపోర్ట్ ఇది. Anyone can go and see it. ఇది జరిగినటువంటి అభివృద్ధి . These are the indicators. Apart from these, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక గొప్ప ఫార్మా యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నాము. దానిని అడ్డుకుంటామని మిత్రులు రామచంద్రారెడ్డి గారు నిన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఏ ప్రగతి కోసం అడ్డుకుంటారో, ఏమిటో అన్నది తెలియదు. 19 వేల ఎకరాలలో ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి అద్భుతమైన ఫార్మాసిటీని, ఫార్మా యూనివర్శిటీతో సహా ఏర్పాటు చేస్తున్నాము. మన దేశంలో ఇంతకు ముందున్న ప్రభుత్వాలు అనుసరించిన విధానాల వల్ల ఇక్కడ ఫార్మా ఇండస్ట్రీ వుందని మనకు అర్థం అవుతుంది. మనం కార్లలో వెళ్తుంటే, గుప్‌మని వాసన వస్తుంటుంది. అంత పొల్యూషన్ ఉంది. నేను చాలా మందిని, నా కార్యదర్శితో సహా అమెరికా, యు.కె వంటి దేశాలకు పంపించాను. Today, we cannot imagine the world without drugs. మెడికల్ కేర్ పెరిగింది. ప్రజలకు అన్నీ తెలుస్తున్నాయి. మునుపటి లాగ ఎవరూ ఉండడం లేదు. కడుపు నొచ్చినా, కాలు నొచ్చినా వెంటనే డాక్టర్ దగ్గరకు పరిగెత్తుతున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తీసుకొని మందులు వాడుతున్నారు. అందువల్లనే జీవిత కాలం కూడా పెరిగింది. లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ పెరిగింది. We cannot imagine the world without drugs. కాబట్టి డ్రగ్స్ అవసరమే. ఈ పొల్యూషన్ అనేది కిచెన్‌లో కూడా ప్రతిరోజూ వస్తుంది. కిచెన్‌ని ఎట్లా శుభ్రంగా పెట్టుకుంటామో, ఆ ఇండస్ట్రీస్‌ను కూడా ఆ విధంగా శుభ్రంగా పెట్టుకుంటే పొల్యూషన్ అనేది ఉండదు. అమెరికా, యూరప్ వంటి దేశాలలో, ఫార్మా ఇండస్ట్రీస్ ఉన్నప్పటికీ, వాటి నుండి వాసనే రాదు. మన దగ్గర వచ్చినట్లు వాసన రాదు. ఫార్మా ఇండస్ట్రీ ఉన్నట్లు తెలియదు. అంతకన్నా మంచిగా, పొల్యూషన్ మొత్తాన్ని ప్రభుత్వ కంట్రోల్‌లో పెట్టి, ఒక యూనివర్శిటీని పెట్టి, వరల్డ్స్ బెస్ట్ ఫార్మా సిటీని పందొమ్మిది వేల ఎకరాలలో తెస్తున్నాము. అది మంచి ప్రగతి కార్యక్రమం. రామచంద్రారెడ్డి గారు, మీ నియోజకవర్గ ప్రజలు కూడా నేను చెప్పేది వింటున్నారు. మీరు ఇప్పటినుండి ఆ స్టేట్‌మెంట్‌ను బంద్ చేసుకోండి. లేదంటే మీకు ఓట్లు తక్కువవుతాయి. ప్రోగ్రెస్‌ని అడ్డుకోవద్దని రామచంద్రారెడ్డి గారికి నేను వినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అది మంచి పాజిటివ్ కార్యక్రమం. కొన్ని వేల మంది నిరుద్యోగ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. ఇండస్ట్రీ పెరుగుతుంది. చాలా పెద్ద లాభం జరుగుతుంది. ఇప్పటికే మనం ఇండియాలో నంబర్ వన్ పొజిషన్‌లో ఉన్నాము. ఇంకా పెరుగుతాము. కాబట్టి దాన్ని అడ్డుకోవద్దని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు చెప్పారు. కిషన్ రెడ్డి గారేమో, మీరు ఓట్లు వచ్చే వాటికే ఖర్చు పెడుతున్నారని అంటున్నారు. నేను ఇంకో మాట చెప్పాలి. మొన్న అరుణ్‌జైట్లీ గారు కూడా స్పష్టంగా చెప్పారు. It is wisdom of economy and leverage of economy. దీనికి పరిధి ఉన్నప్పటికీ, within the existing law, permissible limitsకి లోబడి, Wisdom ఉన్నవాళ్లు లివరేజ్ చేసుకొని ముందు వెళ్తారు. Wisdom లేనిచోట ఎక్కడివాళ్లు అక్కడే ఉండిపోతారు. అది నేను చివరిలో చెబుతాను. What has happened in India, I am going to say.

అధ్యక్షా, గవర్నమెంట్ ఇచ్చే ఎఫ్ఆర్‌బీఎం కావచ్చు, మన సొంత రాబడి కావచ్చు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ కావచ్చు, కేంద్రప్రభుత్వ పథకాలు కావొచ్చు, వీటి కూర్పు అనేది ఒకటి. ఇవి పోనూ, ఒక రాష్ట్రానికి రెవెన్యూ రిసీట్స్ ఎంతైతే ఉంటాయో, అందులో తొంభై శాతం మేరకు అవుటాఫ్ బడ్జెట్ కొంత లోన్ తీసుకొని లివరేజ్ చేసుకునే ఆస్కారం ఉంటుంది. దానిని బాగా వాడుకున్నాము. అధ్యక్షా, ఎవరికిస్తారు? ఒక మాట ఇక్కడ గౌరవ సభ్యులు గమనించాలి. ఇండియాలో no State has the facility, only single State in India, 25 సంవత్సరాల బాండ్‌కు వెళ్లాము. దానికి ధైర్యం, సాహసం కావాలి. Even Reserve Bank had some apprehensions.25 సంవత్సరాలు తరువాత డబ్బులు ఇస్తానంటే మీ బాండ్ ఎవరు కొంటారు, అని అన్నారు. Two times, not once, but twice, the Government of Telangana bonds were sold for 25 years. It has done no where in the Country. I want to place it on record.

ఇవ్వాళ లక్ష రూపాయల వాల్యూ ఇరవై అయిదు సంవత్సరాల తరువాత ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించాలి. మొన్న కౌన్సిల్‌లో నేను ఇన్సిడెంటల్‌గా అక్కడ ఉన్నప్పుడు, ఫైనాన్స్ మినిస్టర్ గారు వారి సమాధానంలో చెప్పారు. బడ్జెట్ రిప్లై అప్పుడు చెప్పారు. మేము అప్పులు తెచ్చి ఏమి చేస్తున్నాము. మిషన్ భగీరథకు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెడుతున్నాము, తప్పా, పెట్టకూడదా? ఇంకొక సంవరత్సరన్నరలో కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతమైన ఫలితాలను ఇవ్వబోతుంది. ఇది ఇన్వెస్ట్‌మెంట్. అప్పు కాదు. It is intelligent way of investing. మనం 25 సంవత్సరాల తరువాత డబ్బు కడతాము. అట్లా అని మేము ఏమీ చెయ్యము అని అనడం లేదు. అది ప్రగతికాముకుల విధానం కాదు. పర్మిసిబుల్‌కి లోబడి, అన్నీ చేస్తాము. ఇంకొక మాట మనవిచేస్తున్నాను అధ్యక్షా. ఎట్లా పడితే అట్లా చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒప్పుకోదు. నేను స్పీచ్ బిగినింగ్‌లోనే చెప్పాను. Broad fiscal policy lies with the Government of India. We cannot play as we like. అయినప్పటికీ ఉదయ్ స్కీమ్‌తో కలిపి, 21 శాతం అప్పు ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి సంబంధించి 41 శాతం ఉంది. We are only 21 percent. ఇంకొక మాట స్పష్టంగా చెబుతున్నాను. మోదీ గారు ప్రవేశపెట్టిన 24 లక్షల 47 వేల కోట్ల బడ్జెట్‌లో మూడవ వంతు, అంటే, 8 లక్షల యాభై వేల కోట్ల రూపాయలు అప్పులు కడుతున్నారు. అప్పుల కోసమే అని, ఆ ఫిగర్ బడ్జెట్‌లో కూడా ఉంది. You can see the figures. ఇది గమనించకుండా, చూడకుండా ఉంటే ఎలా? మోదీ గారి ప్రభుత్వానిది తప్పు అని అందామా? ఇంత అప్పు ఎట్లా కడతారని అడుగుదామా? Government is a continuous process. మోదీ గారు కూడా ఇరవై లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశారు. మీకు ఫిగర్స్ ఇస్తాను. ఈ సంవత్సరం కూడా ఆరు లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకున్నారు. ఆరా, ఏడా .. తొంభై.. అనేది, ఆ కథ నా దగ్గర ఉంది, నేను తరువాత చెబుతాను. మన దేశం ఏమయ్యిందో, మన గతి ఏమయ్యిందో అది కూడా చెబుతాను. నేను జాతీయ రాజకీయాలకు పోతానని వట్టిగా అనలేదు, అది తమాషా కాదు. దాని వెనక పెద్ద ప్రాతిపదిక ఉంది. ఆషామాషీగా చెప్పలేదు. బలమైన ఆలోచనా పునాది మీద చెప్పిన విషయమది. ఊరికే అనలేదు ఆ విషయం కూడా లాస్ట్‌లో చెబుతాను. బడ్జెట్, గవర్నమెంట్ అంటే ఏమిటి? నిధుల యొక్క కూర్పు, నిధుల యొక్క ఖర్చు. ఎట్లా కూరుస్తాము, ఎట్లా ఖర్చు చేస్తాము. ఇది వరల్డ్ వైడ్ ప్రాక్టీస్, కొత్తదేమి కాదు. Market borrowing is part of the budget, it is being done across the world. అప్పులు చేసే ఫెసిలిటీ అన్ని దేశ రాజ్యాంగాలలో పెట్టుకున్నాయి. Market borrowings is a component of budget. It is not wrong. ఆ విధంగా ఉంటుంది. దాన్ని మీరు అపార్థం చేసుకొని మాట్లాడుతున్నారు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. Leveraging economy and investing it properly.. అనేది ఎట్లా ఉంటుందంటే, 2004-14 వరకూ, 23 జిల్లాలలో ఆంధ్రప్రదేశ్‌లోని పెట్టిన క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఒక లక్షా ఇరవై తొమ్మిది వేల కోట్ల రూపాయలు.

1.10 మ. పది సంవత్సరాలలో 23 జిల్లాలకు కలిపి ఆరోజు సమైఖ్య పాలకులు తెలంగాణ ప్రాంతానికి రూ.54 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉన్నప్పటికీ వాళ్లు 50 శాతం కూడా ఖర్చు పెట్టలేదు. తెలంగాణలో వచ్చే ఆదాయం ఎక్కువగా ఉండి కూడా మనకు ఖర్చు పెట్టింది తక్కువ అనే ఉద్ధేశంతోనే మనం ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పది జిల్లాలకు నాలుగు సంవత్సరాలకు కలిపి రూ.1 లక్షా 24వేల కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ జరిగినట్లుగా ప్రతీ పైసాకు లెక్క ఉన్నది. This account we will place on the table of the House for the benefit of the Members. మీ టేబుల్ మీద పూర్తి వివరాలతో కూడిన పట్టికను పెడతాం, సభ్యులందరికీ దానిని సర్క్యులేట్ చేస్తే వాళ్లు కూడా చదువుకుంటారు. We will send the account of Rs.1,24,000 to all the Hon'ble Members of this House. సాఫ్ట్ మరియు హార్డ్ కాపీలను కూడా గౌరవ సభ్యులకు అందజేస్తాము. సభ్యులందరూ వెరిఫై చేసుకొని మాట్లాడితే బాగుంటుంది. మేము శాశ్వతమైన నివారణ కోసం అభివృద్ధి పనులు చేస్తున్నాము. పర్మినెంట్ అసెట్స్ క్రియేట్ చేస్తున్నాము.

కొందరు సభ్యులు డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టలేదని అన్నారు. నిన్న తమరి నియోజకవర్గానికి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ

కార్యదర్శి వచ్చి డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చాలా బ్రహ్మాండంగా ఉన్నదని ప్రశంసించారు. సిద్ధిపేట నియోజకవర్గంలో సుమారు 1200 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తయింది, వాటిని పదిహేను రోజుల్లో ప్రారంభించబోతున్నాము. శ్రీనివాస్ గౌడ్‌గారి నియోజకవర్గంలో 3వేల ఇండ్ల నిర్మాణాలు చేపట్టగా వెయ్యి ఇండ్లు ఇప్పటికే పూర్తి చేయగా మిగిలిన 2వేల ఇండ్లు రెండు మాసాలలో పూర్తవుతాయి. ఈ పథకాన్ని ఆత్రపడి కేవలం ఓట్ల కోసం కుంభకోణాలు చేయలేదు. ఈ డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులకు సంబంధించి ఎల్లయ్యకు వచ్చినా మల్లయ్యకు వచ్చినా బెనిఫీషియరీ సెలక్షన్ మనం తీసుకోవద్దు, ఎవరికొచ్చినా మన రాష్ట్రంలోని పేదవానికే వస్తుంది కాబట్టి ఆ సెలక్షన్ అధికారాన్ని సంబంధిత కలెక్టర్ గారికే ఇద్దాము, కేవలం మండలం పేరు, గ్రామం పేరు మాత్రం మా శాసనసభ్యులను ఎంపిక చేయమని చెబితే వారు కూడా దానికి సహకరించినందుకు నేను సెల్యూట్ చేస్తున్నాను. వారికున్న అధికారాన్ని వదులుకున్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుమీద భయంకరమైన కుంభకోణాలు జరిగాయి. దానిని దృష్టిలో పెట్టుకొని డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులు గానీ, నిర్మాణాలు గానీ పూర్తిగా నిజాయితీగా జరగాలి, ఒకసారి ఇళ్లు కడితే ఆ పేదలకు రెండు తరాలకు ఉపయోగపడటమే కాకుండా ఆ కుటుంబాలు అవమానాల నుంచి బయటపడాలన్నదే మా ఉద్దేశం. Our aim is to improve the dignity of the poor. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా వంద శాతం సబ్సిడీతో గ్రామీణ ప్రాంతాలలో అయితే రూ.5 లక్షలా 4వేలు, పట్టణ ప్రాంతాలలో రూ.5 లక్షలా 30వేలు, హైదరాబాదు నగరంలో అయితే సుమారు రూ.9 లక్షల వరకు ఖర్చు అవుతున్నది. వీటికి వంద శాతం సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. We have given our commitment. ఈ టర్మ్‌లో 2 లక్షలా 60వేల ఇండ్లు కడతామని చెప్పిన విధంగా I am once again assuring to all the Hon'ble Members that we are going to construct 3 lakh double Bed room Houses. ఈ 3 లక్షల ఇండ్లను ఎన్నికల కంటే ముందే పూర్తి చేసి ప్రజలకు అందిస్తాము. కాబట్టి ఈ డబుల్ బెడ్‌రూము ఇండ్ల నిర్మాణాల గురించి ఎవరు కూడా చింతించాల్సిన అవసరం లేదు. మాకెవరూ సానుభూతి చూపించాల్సిన అవసరం లేదు. ఎవరూ అపోహలలో ఉండొద్దని కూడా గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత capital expenditure in Telangana has increased by 224%. ఈ లెక్కలన్నింటినీ గౌరవ సభ్యులందరికీ అందజేస్తాము. రాష్ట్రసంపద పెంచాం, పెరిగిన సంపదను పేదలకు పంచుతున్నాము. ఇది చాలా మంది సభ్యులకు రుచించడం లేదు. ఈ ప్రభుత్వం తాపకు ఒక కొత్త స్కీమును ప్రవేశపెడుతున్నది, ఈ విధంగానే ఉంటే భవిష్యత్తులో మేం ఓట్లను ఆకర్షించుకుంటే వారి రాజకీయ భవిష్యత్తు దెబ్బతింటుందని ప్రతిపక్షాలు బాధపడుతున్నాయి. ఓట్లను ఆకర్షించాలి, ఆకర్షించకపోతేనే తప్పు అవుతుంది. ఏ రాష్ట్రం కూడా సాధించనటువంటి విజయాలను మేం సాధించాం, అవి మా ఖాతాలో ఉన్నాయి. It is a fact.

పవర్ క్రైసిస్ నుంచి ఈ రాష్ట్రాన్ని గట్టెక్కివ్వడం ఒక మంచి గొప్ప విషయం కాదా అని అడుగుతున్నాను. ప్రజలు 24 గంటల విద్యుత్‌ను ఎంజాయ్ చేయడం లేదా? 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రం దేశంలో ఏదైనా రాష్ట్రం ఉన్నదా అంటే అది ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే. Onle single State is Telangana which gives 24 power supply to one and all in the State. ఇది విజయం కాదా? దీనిని కిషన్‌రెడ్డి గారు మెచ్చుకుంటే ఏమవుతుంది? మీ ఇంటికి 24 గంటల విద్యుత్ సరఫరా రావడం లేదా? మీ నియోజకవర్గమైన అంబర్‌పేటలో గానీ చింతల రాంచంద్రారెడ్డి గారి నియోజకవర్గమైన ఖైరతాబాదులో గానీ లక్ష్మణ్ గారి నియోజకవర్గమైన ముషీరాబాద్‌లో 24 గంటల విద్యుత్ సరఫరా లేదా? గతంలో మీ నియోజవకర్గంలో ఏ షాపుకు వెళ్లినా జనరేటర్ల కంపు ఉండేది. ఈ రోజు ఆ పరిస్థితి పోయినందుకు ప్రజలు సంతోషిస్తున్నారు. So, it is a great success, స్టెబిలైజ్ చేశాము. ఆరేడు వేలు ఉన్నదాన్ని ఈ రోజు 15వేల ఇన్‌స్టాల్డ్‌కెపాసిటీకి పెంచాము. నేడో, రేపో కొత్తగూడెంలో మరో 800సిఓడి చేయబోతున్నాము. భద్రాద్రి, యాదాద్రి పనులు బ్రహ్మాండమైన స్పీడ్‌తో జరుగుతున్నాయి. 28వేల మెగావాట్ల దిశగా తీసుకొనిపోతున్నాము. 24గంటల విద్యుత్ సరఫరాను అన్ని వర్గాల ప్రజలతోబాటు రైతులకు కూడా ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ. సోలార్ పవర్‌లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 10మెగావాట్లు మాత్రమే ఉండింది. ఈ రోజు 3,284మెగావాట్ల గ్రీన్‌పవర్‌తో గ్రీన్‌పవర్‌లో హయ్యెస్ట్ నెం.1 కంట్రీలో ఉన్నటువంటి రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమే. ఇది కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లెక్క తప్ప మా లెక్క కాదు. ఇవి అంత సులభంగా సాధించామా? వట్టిగానే వచ్చాయా? తప్పనిసరిగా నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను. ప్రతిపక్షాలకు ఏవో భ్రమలు ఉన్నాయి. అప్పుడప్పుడు బయట స్టేట్‌మెంట్లు ఇస్తుంటారు తప్ప మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినప్పటికీ ఒక్కటి కూడా రుజువు చేయలేకపోయారు. నిజంగా ప్రభుత్వం తప్పు చేస్తే ఒకటన్నా బయటపడాలి కదా? మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయి

అయిదవ సంవత్సరంలో ఉన్నాము. గత పాలకుల హయాంలో ఉన్న అవినీతిని మేము అరికట్టాము. కాంట్రాక్టు ఇస్తే ఇ.పి.సి, అడ్వాన్స్‌గా లంచాలు, మొబిలైజేషన్ అడ్వాన్సులు ఉండేవి. We have rejected that. There is no EPC in Telangana today. మీ ఇష్టం ఉంటే పెట్టమన్నాము.

మిషన్ భగీరథ వంటి కార్యక్రమం మీరు చేసి పోవడం కాదు, బిల్లు తీసుకొని పోవడం కాకుండా ఇ.పి.సి సిస్టం లేదు, మొబిలైజేషన్ అడ్వాన్సులు లేకుండా ఆ స్కీమ్ నడపడానికి పదేళ్లదాక కాంట్రాక్టర్లదే బాధ్యత. పది సంవత్సరాల వరకు మెయింటెనెన్స్ అండ్ గ్యారంటీ అంటే ఎక్కడ ఏది చెడిపోయినా, పాడైనా వాళ్లే పెట్టాలి. మీ ఇష్టం ఉంటే కాంట్రాక్టు తీసుకోండి లేదంటే వద్దని చెప్పాము. ప్రతిపక్షాలు మాత్రం వాళ్లకు వాళ్లు ఏదో అనుకొని మిషన్ భగీరథలో అవినీతి జరుగుతుంది అనే ఒక భ్రమలో వారున్నారు. దానికి I can't help it. తెలంగాణలో పనిచేసే కంపెనీలు నాకు తెలిసి సుమారు 56,57కంపెనీలు పనిచేస్తున్నాయి. చాలా వాటికి పేర్లు తెలియవు. అందులో ఢిల్లీ, బొంబాయి, ఆంధ్రా, మద్రాసు కంపెనీలు, ఎల్ అండ్ టి, షాపూర్‌జి కంపెనీ వంటి అనేక రకాల అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన సంస్థలున్నాయి. Open tender has become online. దాని మీద అవినీతని ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతారు. ఆరోపణ చేస్తే అతికినట్లుగా ఉండాలి. దాదాపు 60కంపెనీలు పనిచేస్తున్నాయి. ఎవరు టెండరు వేసుకుంటే వారికి వర్క్ వస్తుంది. ప్రతిదానికి గుడ్డిగా ఆరోపణలు చేయడం మంచిది కాదు. మిషన్ భగీరథ అంటే కమీషన్ భగీరథ అంటారు, మిషన్ కాకతీయ అంటే కమీషన్ కాకతీయ అంటారు, ఇవేనా ప్రతిపక్ష సభ్యులు చేసే ఆరోపణలు? I am sorry. ఒక రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంటే ఈ రకంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు. గత పాలకుల హయాంలో ఉన్న అవినీతిని మేం పూర్తిగా నిర్మూలన చేశాము. మీ ఇష్టం ఉంటేనే పని చేయండి. లేకపోతే లేదని చెప్పాము. క్వాలిటీ కాంప్రమైజ్ కాలేదు. దానివల్ల ఈ ప్రగతి సాధ్యమవుతున్నది.

పారిశ్రామిక రంగానికి సంబంధించి కొత్త పరిశ్రమలను నెలకొల్పడానికి కావలసిన పర్మిషన్లను 15రోజుల లోపల ఇస్తామని చెప్పినట్లుగా ఇస్తున్నాము. ఇప్పటివరకు అదే 15రోజుల్లో 6వేల పైచిలుకు పరిశ్రమలకు ఇచ్చాము. గతంలో 2013వ సంవత్సరంలో అవుట్‌లుక్ అనే పత్రికలో "హైదరాబాద్ స్కామ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా " పేర్లు, ఫోటోలు వేశారు, ఇది గత చరిత్ర. ఇప్పుడు ఇలాంటి ఉన్నదా? ప్రతిపక్ష సభ్యులు అక్కడక్కడ చెప్పే దొంగతిరుగుడు ఉపన్యాసాలు తప్ప ఎక్కడ కూడా ఇటువంటి పరిస్థితి లేదు. దీన్ని అంతా మార్చేశాము. సెక్రటేరియట్‌లో పైరవీకారుల మందలు ఉండేవి కానీ ఇప్పుడు లేరు. తుపాకీతో కొడదామంటే కూడా ఎక్కడా కుపించరు. గుంపులుగా క్యాంటీన్లు అన్నీ నిండిపోయి ఉండేవి. ఈ రోజు పైరవీ అన్న మాటే లేదు. గతంలో ట్రాన్స్‌ఫర్‌కు పైరవీ, ప్రమోషన్‌కు పైరవీ, అడుగుతీసి అడుగువేస్తే లంచాలు అనే విధంగా ఉండేది. ఒక ఎంపీగారు నాతో సర్‌క్యాస్టిక్‌గా అన్నదేమిటంటే సార్ మీరు మాదగ్గరకు పైరవీకారులెవరూ రాకుండా చేశారని అన్నారు. ఏమైందంటే, ట్రాన్స్‌ఫార్మర్ అని ఎవరూ రావడం లేదు. కరెంటు స్తంభం కావాలని ఎవరూ రావడం లేదు. ఇప్పుడు రాష్ట్రంలో ఆ సమస్య లేకుండా పోయింది. ఇప్పుడు రాష్ట్రంలో వాస్తవం ఒకటి ఉంటే దాంట్లో ఏదో ఉందనుకొని ఊహించుకుంటున్నారు. రికార్డుల సమయంలో భూసేకరణ చేశాము. మొత్తం భూసేకరణ వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలకు కలిపి ముఖ్యంగా అందులో ఇరిగేషన్‌కు నాలుగున్నర లక్షల ఎకరాలకు భూసేకరణ అవసరమైతే చాలా విజయవంతంగా మూడున్నర లక్షల ఎకరాల భూసేకరణను అనేకమైన ఆటంకాలు ఉన్నా కూడా ఇప్పటికే ప్రభుత్వం చేసింది.

సాగునీటి రంగం చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో భారత ప్రభుత్వం, భారత ప్రభుత్వ మంత్రులు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అనేకమంది జర్నలిస్టులు, ఇతర రాష్ట్రాల జర్నలిస్టులు అందరు కూడా వేనోళ్ల కొనియాడుతున్న సెక్టార్ ఇరిగేషన్. తమరు కూడా వెళ్లారు. మండలి ఛైర్మన్‌గారు మొత్తం ఎమ్మెల్సీలను తీసుకొని వెళ్లారు.

1.20 మ. అధ్యక్షా, తమరు కూడా వెళ్లారు. మొత్తం శాసనసభ్యులను, అసెంబ్లీ సిబ్బందిని తీసుకుని ఎయిర్ కండీషన్డ్ బస్సుల్లో నాలుగు రోజుల పాటు కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల, ఇతర సాగునీటి ప్రాజెక్టుల్ని సందర్శించినట్లైతే ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు ఏవిధంగా, ఏ పద్ధతుల్లో జరుగుతున్నాయనే వాస్తవాలు అందరికి తెలుస్తాయని తమరిని నేను ప్రార్థిస్తున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు షిఫ్టుల్లో 26,000 మంది కార్మికులు కంటికి నిద్ర లేకుండా పని చేస్తున్నారు. మీరు రాత్రి 3.00 గంటలకు వెళ్లి చూసినా అక్కడ పని జరుగుతూనే ఉంటుందని నేను సగర్వంగా తెలియజేస్తున్నాను. ఆఘమేఘాల మీద, యుద్ధప్రాతిపదికన అక్కడ పని జరుగుతోంది. షార్టెస్ట్ పాసిబుల్ టైమ్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుని పూర్తి చేయబోతున్నాము. Godavari water is going to come on to the lands of telangana in a big way చాలా జిల్లాలకు ఈ సంవత్సరమే పెద్దఎత్తున గోదావరి నీళ్లు రాబోతున్నాయి. కోటి ఎకరాలకు నీళ్లందించే కలను కూడా 100 శాతం సాకారం చేస్తామని సభ్యులకు మనవి చేస్తున్నాను.

కాకతీయ రాజులు, నవాబులు చెరువులు త్రొవ్వి పుణ్యం కట్టుకున్నారు. గత పాలకులు వాటిని ధ్వంసం చేశారనే విషయం అందరికి తెలుసు. కాకతీయ రాజులు, కుతుబ్‌షాహీలు,

నిజాంలు త్రొవ్వించిన బావుల, చెరువుల వల్ల తెలంగాణకు 265 టి.ఎమ్.సీ.ల నీటి సామర్థ్యం ఉందని అంచనా వేసి 1974వ సంవత్సరంలో బచావత్ అవార్డ్ మనకు కృష్ణా, గోదావరిల ద్వారా 265 టి.ఎమ్.సి.ల నీళ్లను మైనర్ ఇరిగేషన్‌కు కేటాయించింది. 58 సంవత్సరాల సమైక్య పాలనలో చెరువులన్ని విధ్వంసమై చివరకు 65 టి.ఎమ్.సి.ల సామర్థ్యం కూడా లేకుండా పోయాయి. జాలు పారడం, బావుల్లో నుంచి కాలువల ద్వారా నీళ్లు పారే స్థితి పోయి, 800-900 ఫీట్ల లోతుకు బోర్లు వేసే ఖర్మ వచ్చింది. ఈ పరిస్థితిని తక్షణమే బాగు చేయాలని, సీరియస్‌గా తీసుకుని రాజకీయాలకతీతంగా ప్రతి సంవత్సరం అన్ని నియోజకవర్గాల్లోని, అన్ని మండలాల్లోని 1/5 వంతు మేజర్ చెరువుల్ని తీసుకుని మిషన్ మోడ్‌లో దాదాపు 17వేల చెరువులకు పూర్తి స్థాయిలో పూడికతీయడం జరిగింది. వాల్యూమ్ వైస్‌గా తీసుకుంటే 80 శాతం వాల్యూమ్ పూర్తయింది. మిగిలిన పనులు ఈ సంవత్సరం ముమ్మరంగా జరుగుతున్నాయి It is a very great achievement. దీనిని ఇఎన్‌డిపి ప్రశంసించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప పని చేసిందని వరంగల్ జిల్లా నర్సంపేట చెరువు గట్టు మీద "రాజేందర్‌సింగ్ - వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా" తన పుట్టిన రోజుని జరుపుకున్నారు. మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఇతర ప్రాంతాల్లో, మైనర్ ఇరిగేషన్ ద్వారా, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సుమారు 10.5 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టును కొత్తగా సాగుకు తీసుకువచ్చాము.

సీతారామ, కాళేశ్వరం ప్రాజెక్టులు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల్ని పూర్తి చేసి ఇంచుమించుగా 1.24కోట్ల ఎకరాలకు నీళ్లందించే ప్రయత్నం చేస్తున్నామని, దానిని సాధించి తీరుతామని గౌరవ సభ్యులకు, తెలంగాణ రైతాంగానికి మనవి చేస్తున్నాను. తెలంగాణ జిల్లాల నుంచి వేలాది మంది రైతులు వెళ్లి కాళేశ్వరాన్ని చూస్తున్నారని సంతోషంగా తెలియజేస్తున్నాను. అన్ని నియోజకవర్గాల నుంచి రైతుల్ని తీసుకువెళ్లి కాళేశ్వరం ప్రాజెక్టుని చూపించాలని శాసన సభ్యులందరిని కోరుతున్నాను.

జాతీయ రహదారుల అంశంలోనూ గణనీయమైన ప్రగతిని సాధించాము. కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారు, వారి బృందం, నేషనల్ హైవే పనులు చూసేటువంటి గణపతి రెడ్డి గార్లందరిని అప్రిషియేట్ చేస్తున్నాను. వీరందరూ అనేక పర్యాయాలు తిరిగిన తరువాత ఆఖరున నన్ను ఢిల్లీకి రమ్మని చెప్పగా, నేను కూడా రెండు పర్యాయాలు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి గారి దగ్గరికి వెళ్లాను. నితిన్ గడ్కరి గారు మంచి డైనమిక్ మినిస్టర్. జాతీయ రహదారుల విషయంలో తెలంగాణ క్రింది స్థాయిలో ఉన్నందున మీకు సహాయం చేస్తామని ఆయన చెప్పారు.

సమైక్య రాష్ట్రంలో మన రాష్ట్రానికి 2,527 కిలోమీటర్ల జాతీయ రహదారి మాత్రమే ఉంది. జాతీయ రహదారుల విషయంలో నేషనల్ యావరేజ్4 శాతం ఉండగా, మన రాష్ట్రానికి కేవలం 2.20 శాతం మాత్రమే ఉంది. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారు మరియు వారి అధికారుల బృందం చేసిన కృషివల్ల, కేంద్రమంత్రి నితిన్ గడ్కరి గారి సహకారం వల్ల గతంలో ఉన్న 2,527 కిలోమీటర్లకు అదనంగా 3,174 కిలోమీటర్ల జాతీయ రహదారుల్ని సాధించుకున్నాము. ప్రస్తుతం 5,701 కిలోమీటర్ల జాతీయ రహదారి కలిగిన ప్రాంతం నా తెలంగాణ రాష్ట్రం. Today we have 5,701 kilometers as against 2,527 kilometers in the year 2014. ఇది ఆర్ అండ్ బి శాఖ, తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతి కాదా? రూ.7,000 కోట్ల రూపాయలతో ల్యాండ్ అక్విజిషన్, ఇతర పనులు జరుగుతున్నాయి. ఆ రోజు జాతీయ రహదారుల విషయంలో జాతీయ సగటు 4.0 శాతం ఉండగా, మనకు కేవలం 2.20 శాతం మాత్రమే జాతీయ రహదారులు ఉన్నందుకు కుమిలిపోయాము, ఏడ్చాము. కానీ, ఈరోజు కూడా దేశ సగటు 4.0 శాతం మాత్రమే ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల సగటు మాత్రం 4.90 శాతంగా ఉందని గర్వంగా తెలియజేస్తున్నాను. జాతీయ రహదారుల్లో జాతీయ సగటు కన్నా అధికంగా ఉన్నాము.

చాలా ధైర్యంగా, సాహసంగా 31 కొత్త జిల్లాల్ని, 125 కొత్త మండలాలను ఏర్పాటు చేశాము. ఇది మామూలు విషయం కాదు. ఇలా చేయడానికి చాలా సాహసం కావాలి. తలక్రిందులైతారని చాలా మంది మమ్మల్ని భయపెట్టారు. అద్భుతమైన పరిపాలన సంస్కరణల వల్ల జిల్లా కార్యాలయాల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించే భారం తప్పిందని ప్రజలు ఆనందపడుతున్నారు. గతంలో ఎమ్మెల్యేలకు కార్యాలయాలు లేకపోయేవి. ఎమ్మెల్యేలకు కార్యాలయాలు నిర్మించే కార్యక్రమం ప్రారంభమై ఇప్పటికే 20-30 కార్యాలయాలు పూర్తయ్యాయి. నా నియోజకవర్గంలో మొన్ననే మంత్రి గారు కార్యాలయాన్ని ప్రారంభించారు. షార్ట్ పిరియడ్‌లో ఎమ్మెల్యేల క్వార్టర్స్ కూడా పూర్తైతాయి. అధ్యక్షా, తమరి ఆదేశాల ప్రకారం గౌరవ ఎమ్మెల్యేల ప్రొటోకాల్ స్టేట్ చీఫ్ సెక్రటరి కంటే అధికంగా ఉంటుంది. తమరు, ఛైర్మన్ ఆధ్వర్యంలో ఇచ్చే ప్రొటోకాల్ ప్రకారం, మంత్రులు, ఎమ్.పిల తరువాత ఫస్ట్ రో ఎమ్మెల్సీ గారిది ఉంటుంది. 23, 24 రో మన ఎమ్మెల్యేది. ఇక్కడేమో చీఫ్ సెక్రటరీ కన్నా అధికం, Here our MLAs protocol is higher than the Chief Secretary of the State. ఒక సర్పంచ్, సింగిల్ విండో ఛైర్మన్, మండలాధ్యక్షుడు, జెడ్.పి. ఛైర్మన్, మునిసిపల్ ఛైర్మన్లు జండా పండుగ రోజున జండాలను ఆవిష్కరిస్తారు? కానీ, ఎమ్మెల్యే ఎక్కడ జెండాను ఆవిష్కరిస్తారు. లక్షల మందితో ఎన్నుకోబడిన ప్రతినిధి ఎక్కడ

జెండాను ఎగురవేయాలో తెలియదు. ఎవరైన అధికారిని పిలిస్తే ఎమ్మెల్యేకు పర్సనల్‌గా అసిస్టెన్స్‌గా అధికారి అక్కడికి రాడు. ప్రొటోకాల్ ఉన్నప్పటికి ఎమ్మెల్యే సొంతింటికి పోవచ్చు, లేదనే అధికారుల్లో శషభిషలు ఉంటాయి. ఎమ్మెల్యేల కార్యాలయాల నిర్మాణం పూర్తైన తరువాత, వారి గౌరవం పెంచడానికి, ఆయా నియోజకవర్గకేంద్రాల్లోని అధికారులకు కచ్చితంగా ప్రభుత్వం, తమరు కూడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. నియోజకవర్గ కేంద్రంలో ఉండే ఉన్నతాధికారి ఆర్డీఓ గానీ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు వారి కార్యాలయాల్లో జెండా వందనం ముగించుకొన్న తరువాత ఎమ్మెల్యే గారి కార్యాలయానికి వెళ్తే అక్కడ ఎమ్మెల్యే గారు జెండాను ఆవిష్కరిస్తారు. ఆ విధంగా చేసే రోజు త్వరలోనే రాబోతుంది. This is to improve the dignity and respect of the Hon'ble MLAs of the august House. ఎమ్మెల్యేలకు కార్యాలయాలు ఉన్నట్లైతే వారు ప్రజలకు చేరువలో ఉంటారు, కార్యకలాపాలు జరుగుతుంటాయి. జెండా వందనం చేసే ఆస్కారం ఉంటుంది. కానీ, ఈ రోజు ఎక్కడ జెండాను ఎగిరేయ్యాలో తెలియని దుస్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా ఈ ప్రయత్నాన్ని చేస్తున్నాము. ఇది కూడా నెగిటివ్ అంటే మేము ఏమి చేయలేము.

కొత్త కలెక్టరేట్లు, కొత్త జిల్లా పోలీసు కార్యాలయాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. డిప్యూటీ స్పీకర్ మరియు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గార్లు ఆహ్వానించి నందున సమావేశాల అనంతరం నేను కూడా మెదక్, నిర్మల్‌కు పోవాలని అనుకుంటున్నాను. కొన్ని చోట్ల నూతన కలెక్టరేట్లు ప్రారంభమయ్యాయి, మరికొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయి మరియు ఇంకా కొన్ని చోట్ల పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఈ సంవత్సరంలోనే చాలా వరకు కొత్త కలెక్టరేట్లను, కొత్త డిస్ట్రిక్ట్ పోలీసు కార్యాలయాల నిర్మాణాలను పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

1.30 మ. అధ్యక్షా, సంక్షేమ రంగంలో మనకు ఎవరు పోటీ లేరు, సాటి కూడా లేరు. Nobody even matches. నేను ఇందాక మనవి చేసినట్లుగా, సంపదలేకపోతే ఎంత ధైర్యం కావాలి? మొదట్లో భయపడ్డాము. చాలా మంది అవహేళన కూడా చేశారు. మీరు ప్రారంభిస్తున్నారు. కానీ, ఆ విధంగా ఇస్తారా, అవుతుందా అని మాట్లాడారు. రూ.51,000 లతో ప్రారంభమైన కళ్యాణలక్ష్మి ఈ రోజు రూ.1,00,116 లకు చేరింది. సంపద సృష్టించాము, సంపద ఉంది కాబట్టే, పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.1,00,116 ఇవ్వగల్గుతున్నాము. ఇది నాకు వ్యక్తిగతంగా ఆనందం ఇచ్చే విషయము. ఆ ట్రామా నాకు తెలుసు. పేద ప్రజలు ఎంత బాధపడుతారో నాకు తెలుసు. ప్రభుత్వం అందించే ఈ రూ.1,00,116లతోనే పెళ్లి చేసుకునే కొన్ని లక్షల కుటుంబాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. ప్రభుత్వం వాళ్లకు భరోశా ఉంటుంది. వాళ్లకు ఎటువంటి బాధ లేదు. ఈకార్యక్రమంలో అవినీతి లేకుండా, గౌరవశాసనసభ్యులు చెక్కులు పంపిణి చేస్తున్నారు. వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతున్నది. అది అలాగే కొనసాగుతుంది.

భారతీయ జనతాపార్టీ కూడా పరిపాలించింది. కానీ వాళ్లు ఈ విధంగా ఇవ్వరు. బి.డి.కార్మికులకు రూ.1000లు భృతి ఇచ్చే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఒంటరి మహిళలకు భృతి ఇచ్చే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం . బోదకాలు బాధితులకు రూ.1000ల పెన్షన్ ఇచ్చేది, భారత దేశంలో ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. టిఫ్‌టిలో గౌడ్లకు పెన్షన్ ప్రతిపాదించిన ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నంపెట్టే ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, ధర్నాలు లేకుండా మెస్ చార్జీలు పెంచిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఎస్.సి, బి.సి., ఎస్.టి, ఇ.బి.సి.లకు రూ.20లక్షలు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ ఇచ్చే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ.

(ట్రెజరీ బెంచీల నుండి కరతాళ ధ్వనులు.)

అత్యల్ప వేతనాలు పొందుతున్న రెండు లక్షల ముప్పైఎనిమిది వేల మందికి రూ.1100కోట్లను ప్రతిసంవత్సరం భారం తీసుకొని రూ.12000నుంచి, రూ.40,000వరకు జీతాలు పెంచిన ఒకేఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఇవన్నీ నిజాలు కావా? ఇవన్నీ అసత్యాలేనా? అసత్యాలైతే ముఖ్యమంత్రి లేచి నిండుసభలో మాట్లాడుతాడా? లైవ్ టెలికాస్ట్‌లో నేను చెప్పగలుగుతానా? నేను చెప్పేది నిజమో, అబద్ధమో మీరందరు వినడం లేదా? ఇంకో విపరీతమైన రికార్డుకి మొత్తం దేశమంతా ఆశ్చర్యపోతున్నది. మొన్న, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో అవలంభిస్తున్న 'కేసీఆర్ కిట్' అనే పథకాన్ని కాపీ కొట్టి వాళ్ల రాష్ట్రంలో ప్రారంభించుకున్నారు. ఆ ముఖ్యమంత్రిగారు ఏం చెప్పారంటే, Srujan se Visarjan Tak అంటే పుట్టినప్పటి నుంచి చనిపోయే దాక పథకం ఉంటుందని ఆ ముఖ్యమంత్రిగారు చెప్పినదానికంటే మూడు రెట్లు మన దగ్గర ఎక్కువ ఉన్నాయి. శివరాజ్‌చౌహాన్ గారికి నేను ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతూ,

Srujan se Visarjan Tak جس اسکیم کا انہوں نے اعلان کیا، ان سے تین گنا تلنگانہ میں زیادہ ہے۔

ఆ విధంగా కేసీఆర్ కిట్టు పథకం ఉన్నది.

ఈ రాష్ట్రంలోని వీటన్నింటిని మించినటువంటిది, అత్యంత సాహసంతో కూడుకున్నటువంటిది, చాలా గొప్ప విజయం సాధించిన మరియు రైతులు బాగా సంతోషపడుతున్న స్కీమ్ భూరికార్డుల ప్రక్షాళన స్కీము. మాఫీయాలు, ముఠాలు, ఎవరు ఎవరికి ఇస్తారో, ఎవరి భూమి ఏమిటో తెలియని పరిస్థితి ఉన్నది. దాన్ని చేయడానికి మొట్టమొదటి విడతలో విస్తృతంగా ఉండే రూరల్ ఏరియాలను

తీసుకున్నాము. హైదరాబాద్ సిటీ తప్ప, అన్ని పట్టణాలల్లో కూడా మొత్తం ప్రక్షాళన అయ్యింది. టౌన్‌ప్లానింగ్ మరియు మున్సిపాలిటీల క్రింద హైదరాబాద్ ఏరియా ఒక్కటే ఉన్నది. హైదరాబాదు నగరంలో కూడా భూప్రక్షాళన పూర్తి చేస్తాము. రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల్లో కూడా సర్వే నెంబర్ల వారీగా భూప్రక్షాళన పూర్తి అయిపోయింది. 96శాతం భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. పాస్‌పుస్తకాలు ప్రింట్ అవుతున్నాయి.

రైతుబంధు పథకం ఇంతకుముందు మార్కెట్‌లో ఉండేది, దాన్ని విస్తరించి రూ.1200కోట్ల బడ్జెట్‌ను ఆర్థికమంత్రిగారు ప్రతిపాదించారు. హౌస్ పాస్ చేస్తే ప్రపంచంలోనే నెం.1ఎక్కడా లేని విధంగా రైతులకు పెట్టుబడి పెట్టబోతున్నాము. ఒక రైతుకు ఎకరానికి రూ.8,000లు చొప్పున ఇవ్వబోతున్న మొట్టమొదటి ప్రభుత్వం ఇండియాలో తెలంగాణ ప్రభుత్వం. అవి కూడా చెక్కులన్నీ ప్రింట్ చేసి గౌరవ శాసనసభ్యులు, గౌరవ పార్లమెంట్ సభ్యులు, గౌరవ శాసనమండలి సభ్యుల చేతుల మీదుగానే రైతులకు పంచిపెడుతాము. వేరే ఎవరో కాకుండా పారదర్శకంగా ఖచ్చితంగా వాటిని పంచిపెడుతాము.

(ట్రెజరీ బెంచీల నుండి కరతాళ ధ్వనులు.)

పూర్తి స్థాయి నెగ్లెక్ట్ అయిన రైతుల బ్రతుకులకు ఒక భరోశగానే కాకుండా, రైతులందరికి కూడా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క రైతుకు రూ.5లక్షల బీమా సౌకర్యాన్ని కూడా ప్రభుత్వమే కల్పిస్తున్నది. ఆర్థిక మంత్రిగారు రూ.500కోట్లు దానికోసం డబ్బును కూడా కేటాయించారు. వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డిగారు వారిని, మా వాళ్లందరూ కూడా లక్ష్మీపుత్రుడని పిలుస్తుంటారు. ఆయన వ్యవసాయశాఖ మంత్రి అయినప్పటి నుంచి ఆ శాఖలో బ్రహ్మాండమైన పనులు జరుగుతున్నాయి. అన్ని రకాల అభివృద్ధి జరుగుతున్నది. వ్యవసాయం నాలుగు శాతం నుంచి ఏడు శాతానికి అభివృద్ధి చెందింది. వారి ఆధ్వర్యంలో రైతులకు మేలు చేస్తున్నారు.

గతంలో తెలంగాణ వచ్చేనాటికి గోదాములు సామర్థ్యం కేవలం నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉండేది. ఈరోజు 22.5లక్షల మెట్రిక్ టన్నులకు దాన్ని పెంచాము. తమరు పోతే ఎక్కడ చూసినా బ్రహ్మాండంగా ప్రతి మండల కేంద్రంలో ఇంచుమించుగా గోదాములు కనిపిస్తున్నాయి. ఇటీవల మార్కెటింగ్ మంత్రిగారు పేపర్లో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. కొత్త మండలాల్లో కూడా గోదాములను అవసరాలను బట్టి ఏర్పాటు చేస్తామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. బహుశా వారి పరిశీలనలో ఆ అంశం ఉంది. ఆ నిర్ణయం కూడా త్వరలోనే తీసుకొని అన్ని మండల కేంద్రాలకు గోదాములు వచ్చే పద్ధతిలో ముందుకు పోతామని తెలియజేస్తున్నాము. అజంజాహి మిల్లు గురించి తమరికి అందరికంటే ఎక్కువగా తెలుసు. కడియం శ్రీహరి గారు ఉపముఖ్యమంత్రి కాబట్టి వారికి కూడా తెలుసు. వరంగల్ జిల్లా గౌరవ శాసనసభ్యులకు తెలుసు. కొండా సురేఖగారు, వినయ్‌భాస్కర్‌గారు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోని అజంజాహి మిల్లు అడుగంటిపోయిందని తెలంగాణ ఉద్యమంలో పాడుకున్నాము.

దాన్ని తలదన్నే రీతిలో దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును వరంగల్‌లో నేను శంకుస్థాపన చేయడం జరిగింది. చాలా పెద్దఎత్తున పదకొండు ఎకరాల్లో మొదలుపెట్టాము. అది కూడా అన్ని రకాలుగా ముందుకు పోతోందని తెలియజేస్తున్నాను. ప్రగతి పథంలో ప్రజారోగ్యం తప్పకుండా వందశాతం మునుపటికన్నా ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనితీరు మెరుగైనది. గతానికి ఇప్పటికి పోలిస్తే చాలా శాతం మెరుగైనది కొంత ప్రజలల్లో విశ్వాసం వస్తున్నది. అనేకమైన పేదలకు అవసరమైనటువంటి డయాలసిస్ సెంటర్లను ఆరోగ్య మంత్రిగారు ఏర్పాటు చేయించారు. దాదాపు 30కేంద్రాలల్లో డయాలసిస్ సెంటర్లు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పనిచేస్తున్నాయి. మేము పెడితే ఆషామాషీగా పెట్టడం లేదు. డయాలసిస్ చేసే పరికరం ఏదైతే ఉంటుందో గతంలో ఇదే రాష్ట్రంలో సుమారు 5మంది రోగులకు వాడేవారు. దాని ఎఫెక్ట్ తక్కువగా ఉండేది. కొంత ఖర్చు అవుతుంది. పేదవాళ్లకోసం మన డబ్బులు పోయినా పర్వాలేదని చెప్పి ఆ ఖర్చును భరించి ఖచ్చితంగా ఆ పరికరాన్ని ఒకసారి యూజ్ చేసి విసర్జిస్తారు.

ఆ విధమైన క్వాలిటీ డయాలసిస్ దాదాపు 30సెంటర్లలో తెలంగాణ వ్యాప్తంగా తెచ్చాము. ఇంకా ముందుకు తెస్తాము. బ్రెస్ట్ క్యాన్సర్ మహిళకు వస్తుంది. ఇంతకు ముందు ఎవరు పట్టించుకోలేదు. వాళ్ల ఖర్మ అని వాళ్లు వదిలేశారు. ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రికి పుష్కలంగా డబ్బులు ఇచ్చి మోమోగ్రఫీ మిషన్లు ఇంపోర్ట్ చేయించి ఈరోజు వాటిని టెస్ట్ చేస్తున్నారు అర్లీ స్టేజ్‌లోనే దాన్ని అరికట్టే చేసే పద్ధతిని చేస్తున్నారు. అక్కడ ఇంప్రూమెంట్ చేయడమే కాదు. నేను మరో సంతోషకరమైన మాటను ప్రకటిస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఉండే పేదలందరికి ప్రతి గ్రామంలో కూడా ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి ప్రభుత్వ పక్షానే అందరికి కూడా అవసరం ఉన్న పేదలకు కంటి పరీక్షలు చేయబోతున్నాము. ఉచితంగా కళ్లద్దాలు దాదాపు 80లక్షల కళ్లద్దాలు అవసరమవుతాయని అంచనా వేశారు. 80లక్షలు అయినా కోటిమందికైనా ఉచితంగానే ప్రభుత్వం కళ్లద్దాలను అక్కడికక్కడే సప్లై చేయడం జరుగుతున్నది.

అదే విధంగా ఏగ్రామంలోనైన, సిటీలల్లో ఏబస్తీ అయినా పర్వాలేదు. క్యాటరాక్ట్ ఆపరేషన్లు కానీ ఇంకా రెండు మూడు రకాల ఆపరేషన్లు ఉంటాయి. అవసరమున్నవాళ్లందరికి ప్రభుత్వమే

ఉచితంగా ప్రభుత్వ ఖర్చుతో క్యాటరాక్ట్ ఆపరేషన్‌ను కూడా చేయిస్తామని నేను మనవి చేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులను తమరి ద్వారా నేను కోరుతున్నాను. వారి వారి నియోజకవర్గంలో చాలా క్రియాశీలకంగా వ్యవహరించి ఈ కంటి వైద్య శిబిరాలను విజయవంతం చేయించాలి. పేదలకు దీన్ని అందుబాటులోకి తీసుకొనిరావాలని మనవిచేస్తున్నాను.

నేను మరో పథకం కూడా ప్రకటిస్తున్నాను. అమెరికాలో కలిగిన వాళ్లు ఆరోగ్య పరీక్షలు పీరియాడికల్‌గా చేయించుకుంటారు. వాళ్లు రోగాలు ముదరక ముందే అర్లీ స్టేజ్‌లో డిటెక్ట్ అవుతాయి. ప్రాణాలు కాపాడుతారు. మన దేశంలో ఆ పరిస్థితి లేదు . అందువల్ల ఆ పరిస్థితి తెలంగాణ ప్రజలకు తేవాలని నేను మళ్లీ ఎంఫసైజ్ చేస్తున్నాను. మన రాష్ట్రం ధనిక రాష్ట్రం కాబట్టి, గ్రోయింగ్ స్టేట్ కాబట్టి ఈ ప్రతిపక్షాలవాళ్లు ఎన్ని శాపాలు పెట్టినా అవి వాళ్లకే ముట్టాలని అనుకుంటూ, ప్రజలకు మాత్రం మంచి జరగాలని నేను కోరుకుంటున్నాను. మనది ధనిక రాష్ట్రం కాబట్టి అమెరికాలో ప్రైవేటు కుటుంబాల వాళ్లు ఏ విధంగా అయితే ప్రతిసంవత్సరం మెడికల్ టెస్ట్ చేయించుకుంటారో అటువంటి కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రజలందరికి ప్రతి సంవత్సరం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాము.

ఏదో తమాషాకు ఒకసారి టెస్ట్ చేసి వదిలిపెట్టడం కాదు. దాని పేరు ఒక లైనులో చెప్పాలంటే It can be captioned into one line: "Health Profile of Telangana State." Each person will be given a complete Health Card. అలాంటి స్కీమ్‌ను తెస్తున్నాము. దానికి టైమ్‌పడుతుంది. ఆరోగ్యమంత్రిగారు, వాళ్ల అధికారులు సమావేశమయ్యారు. అది మొదలవుతుంది. ఈ ఉచితవైద్య కంటి శిబిరాలు, వారికి అద్దాలు సప్లై చేయడం క్యాటరాక్ట్ ఆపరేషన్లు ఏమో 8నెలలు కాలంలో పూర్తి చేస్తారు. 7-8 నెలల్లో రాష్ట్రంలో ఉన్న వాళ్లందరికి ఉచిత అద్దాలు ఇస్తారు. క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తారు. అవన్నీ కూడా చేస్తారు. ఉచిత ఆరోగ్య పరీక్షలకు సంబంధించి కార్యక్రమాన్ని మొదలుపెట్టబోతున్నాము. ఇది టైమ్ తీసుకుంటుంది. మంత్రిగారిని అధికారులను నేను కోరాను. ఇది కెనడా, ఇంగ్లాండ్ దేశాలల్లో బ్రహ్మాండంగా అమలులో ఉన్నదని చెప్పారు. ప్రభుత్వమే ప్రతి సంవత్సరం ప్రజలందరికి హెల్త్ టెస్ట్ చేసి వాళ్లకార్డును అప్‌డేట్ చేస్తారు. దాన్ని కంప్యూటరైజ్ చేస్తారు. ఆ వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ ఏమిటి, మంచిచెడ్డ ఏమిటి , బి.పి ఎంత ఉందని వంటి సమాచారం తీసి రెడీగా ఉంటుంది. అది ప్రతిసంవత్సరం చేస్తారు. సిస్టమ్ ఫుల్‌పిల్‌గా ఉండాలి కాబట్టి ఏ దేశాలల్లో బాగుందని అడిగితే కెనడా, యుకెలో బాగుందని చెప్పారు.

1.40 మ.

మా ఆరోగ్య శాఖ మంత్రిగారిని, అధికారుల బృందాన్ని నేను కోరాను. ఈ సమావేశాల తర్వాత వెంటనే వాళ్లు ఆ దేశాలకు వెళ్లివస్తారు. వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో దాన్ని ఆలోచన చేసి ఆ స్కీమ్‌ను కూడా మొదలుపెడతామని మనవి చేస్తున్నాను. పూర్తి స్థాయి మానవీయ కోణంలో అద్భుతంగా ఈ ప్రభుత్వం ముందుకుపోతున్నది. దీన్ని కొనసాగిస్తాము. ఎవ్వరేమనుకున్నా ఎన్ని శాపాలు, దీవెనలు పెట్టినా ఎన్ని రకాలుగా మా దృష్టి మళ్లించాలనుకున్నా మేము డైవర్ట్ కాము. అంకిత భావంతో ఖచ్చితంగా ముందుకుపోతామని తెలియజేస్తున్నాను. రెసిడెన్షియల్ స్కూళ్లు పెట్టాము. రెసిడెన్షియల్ స్కూళ్లు క్రమక్రమంగా పెంచుకుంటూ పోవాలనే ఆలోచనలో ఉన్నాము. బీసీల కోసం ఒకేసారి 119 స్కూళ్లను తెలంగాణ ప్రభుత్వం మాత్రమే ఏర్పాటు చేసింది. గతంలో ఎవరూ ఈ విధంగా పెట్టలేదు. భవిష్యత్‌లో మండలానికి ఒక బీసీ గురుకుల పాఠశాలను తెచ్చే ప్రయత్నంలో ఉన్నామని తెలియజేయడానికి నేను గర్వపడుతున్నాను. ఆ విధంగా ఒక పద్ధతిగా చేసుకుంటూపోతాము.

ఆసుపత్రుల్లో 20శాతం ఇన్‌పేషంట్లు, 30శాతం ఔట్‌పేషంట్లు పెరిగారు. ఇవన్నీ కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవల మీద కలిగిన నమ్మకం. EODB viz., "Ease of Doing Business" లో తెలంగాణ నెం.1 స్టేట్ అని కేంద్ర ప్రభుత్వమే మాకు సర్టిఫికేట్ ఇచ్చింది. ఆదాయ అభివృద్ధిలో కూడా తెలంగాణ నెం.1 అని కేంద్ర ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. పోలీసు వ్యవస్థను బలోపేతం చేశాము. సీసీ కెమెరాలను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేస్తున్నాము. పేకాటను నిర్మూలించాము. అది కూడా కొంత మందికి కోపమే ఉన్నది. పూటకో క్లబ్బు, పేటకో క్లబ్బు ఉండేది. నాయకులు మామూళ్లు వసూలు చేసుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. గుడుంబాను నిర్మూలించాము. షీటీమ్స్ తెచ్చాము. దేశంలో ఎక్కడా లేని విధంగా 22 అంతస్తులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను హైదరాబాద్‌లో కడుతున్నాము. ప్రతిపక్షాలకు 22 అంతస్తుల బంగ్లా కూడా కనుపడడం లేదు. కావున దానిని చూడాలని వారిని కోరుతున్నాను. మాకు ప్రసంశలు లెక్కలేకుండా వచ్చాయి. ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు కైలాస్ సత్యార్థిగారు, రాజేంద్రసింగ్‌గారు, అనేకమంది పెద్దలు వచ్చారు. పంట పెట్టుబడి మీద ఎమ్.ఎస్ స్వామినాథన్‌గారు కూడా ప్రశంసించారు. మా మీద బాగా ఆదరణ పెరుగుతున్నది. ప్రజలు హర్షిస్తున్నారు, సంతోషిస్తున్నారు. మామూలు ప్రజలే కాకుండా సాహితీ వేత్తలు, భాషావేత్తలు, సంతోషిస్తున్నారు. మన సంస్కృతి కాలరాయబడింది. మన భాష, యాస, వెక్కిరించబడ్డదని ఉద్యమ సందర్భంలో మీకు తెలుగు రాదని అవహేళన చేశారని మనం బాధపడ్డాము. తెలంగాణలో ఎంత ప్రతిభ ఉన్నదో, ఎంత గొప్పతనమున్నదో, ఎంత సాహితీ విశిష్టత ఉన్నదో, ప్రపంచానికి చాటిచెప్పాలనే ఒక మహాసంకల్పంతో చాలా అద్భుతంగా ప్రపంచ తెలుగు మహా సభలను ఈ ప్రభుత్వం

నిర్వహించింది. ఆ మహా సభలు ఏ విధంగా ఎంత అద్భుతంగా జరిగాయో, గౌరవ రాష్ట్రపతిగారు స్వయంగా పాల్గొని ఏ విధంగా ప్రశంసించారో ప్రపంచమంతా గమనించింది. 42 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చి తెలుగు మహా సభల్లో పాల్గొన్నారు. మొన్ననే తమరి ఆధ్వర్యంలో పదవ తరగతి వరకు తెలుగు తప్పనిసరి అని చెప్పి బిల్లును కూడా పాస్ చేశాము. అది చాలా సంతోషం. మన భాషను బ్రతికించుకోవడానికి ఆ విధంగా దాన్ని కూడా సాధించామని మనవి చేస్తున్నాను. ఒక కన్ఫ్యూజన్‌లో అనిశ్చిత స్థితిలో మొదలైనప్పటికీ అనతికాలంలో ఇంత బలంగా ఇంత స్పష్టంగా అడుగులు ముందుకు వేసి పూర్తి అవినీతి రహితంగా, స్వచ్ఛమైన పాలనతో ఎటువంటి తొటుపాటు, తడబాటు లేకుండా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోతున్నాము.

ఆకుపచ్చ, ఆరోగ్య, అభ్యుదయ తెలంగాణ కావాలి. 24 గంటలు వెలుగులు విరజిమ్మే వెలుగుల తెలంగాణ కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆ దిశగా మేము ప్రయత్నం చేస్తున్నాము. చివరకు నేను ముగించే ముందు కొన్ని విషయాల్లో బాధపడుతున్నాను. అప్రాప్రియేషన్ కాబట్టి తమరు అనుమతించారు. రెండు ముఖ్యమైన బిల్స్ ఉన్నాయి. పంచాయితీ రాజ్ ఎన్నికలు పెట్టాల్సి ఉన్నది. ఆ బిల్స్ కూడా ఉన్నాయి. తమరు facilitate చేస్తామని చెప్పారు. ఒకపది నిమిషాలు తర్వాత బిఏసీకి పిలుస్తానన్నారు. ఎట్లా చేస్తారో ఆలోచన చేయండి. నేను సెక్రటరీ గారికి కూడా ఆల్‌రెడీ రెక్వెస్ట్ చేశాను. ఆ విధంగా రెండు రోజులు సభ పొడగించుకుందాము. కానీ ముగించే ముందు నేను బాధతోనే ఒక విషయాన్ని చెబుతున్నాను. స్పష్టంగా నాకు సమాచారం వచ్చింది. ప్రధాన ప్రతిపక్షం వాళ్లకు సబ్జెక్ట్ లేక, ఇక్కడ మాట్లాడే స్తోమత లేక మనము సభలో కూర్చుంటే లాభమా, బయట కూర్చుంటే లాభమా అని ఆలోచించి, సభలో ఉంటే మనకు ఏమి లాభం లేదు మనం సొదే వినుకుంటూ కూర్చోవాలా, కాబట్టి బయటకే పోదాము. గడ బడ్ చేస్తే మనకు మంచిగా అవుతుందని, గవర్నర్ ప్రసంగం సమయంలో గడ్ బడ్ చేయాలి అని దురుద్దృష్టవశాత్తు అలా మాట్లాడి పని గట్టుకొని వచ్చి మాట్లాడారు. 'స్వామి గౌడ్‌గారి మీద పడ్డదేమోకానీ, మేము కొడదామనుకున్నది గవర్నర్ గారిని' అని బయటకు పోయి వాళ్లే స్టేట్‌మెంట్ ఇచ్చారు. గవర్నర్‌గారిని కొడతారా? ఈ విషయాన్ని లోకమంతా చూశారు. ఈ విషయం గురించి నేను ఒక్కడినే మాట్లాడడం లేదు. ఇది బాధాకరం, ఇది మంచిది కాదు.

మీరు ఏ విషయం ప్రస్తావించినా ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నదని, ఎన్ని రోజులైనా సభలు జరపడానికి సిద్ధంగా ఉన్నామని తమరి ఆధ్వర్యంలో జరిగిన బి.ఏ.సి. సమావేశంలోనే చెప్పాము. ఇక ఇష్యూ ఏముంది? There is no issue at all. In fact, there need not be any issue. Why was issue made? With a clear intension చేశారు కాబట్టి దాని మీద మేము కఠినంగా వ్యవహరించాము. తప్పకుండా ఆ విధంగా వ్యవహరిస్తాము. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన రాష్ట్రం, రాష్ట్ర గౌరవానికి మా ప్రాణం పోయినా సరే భంగం వాటిల్లనివ్వము. తెలంగాణ శాసనసభ గొప్పగా జరుగుతుందని, చర్చలు భంగం జరుగుతాయని, పద్దులు పాస్ అవుతాయని, గిలిటెన్ కానివ్వము అనే సాంప్రదాయాన్ని కూడా చెడిపోనివ్వము. ప్రతిపక్షంవాళ్లు అరాచకం చేస్తామంటే చూస్తూ ఊరుకోము. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. కాబట్టే, ఆ విధంగా చర్యలు తీసుకున్నాము. చివరగా నేను ముగించే ముందు ఇంకో మాటను కూడా చెప్పాల్సిన అవసరం ఉన్నది.

میرے بھائی اکبر صاحب نے بہت حساب و کتاب بتایا۔ تین چار سال کا بھی حساب بتایا۔ میں آپ سے ایک ہی بات کہنا چاہتا ہوں کہ

The Broad Fiscal Policy lies with the Government of India. The successive Governments in the country for the last seven decades have miserably failed. Neither they liberalized their own economy, nor did they allow the States to liberalize their economy.

جن کے پاس resources زیادہ ہوتے ہیں، وہ جلدی ترقی کرتے ہیں، یہ آپ کو معلوم ہے۔ جن ریاستوں کے پاس زیادہ resources ہیں، وہ جلدی ترقی کرتے ہیں۔ مرکز میں یہ لوگ نہ خود کرتے ہیں، نہ ریاستوں کو کرنے دیتے ہیں۔ یہ ستر سال سے ہندوستان میں ہو رہا ہے۔ اس میں کوئی نئی بات نہیں ہے۔ آپ نے کہا کہ انہوں نے بیچ میں ادھر ایک قانون لایا۔ اودے اسکیم لائی، اور کہا کہ لو، اس طرح سے ہم پر نو ہزار روپے بیچ ادھر ٹھوک دے۔ End of the year دیکھیں تو اس میں ٹال مٹول ہو جائے گا۔ اکاؤنٹس بدل جائیں گے۔ ایسے کئی اسکیمس ہیں جن کو مرکز شروع کرتی ہے، جیسے گزشتہ حکومت نے ماڈل اسکولس قائم کیے، اس حکومت نے کہا کہ no model schools، پھر وہ سارا پیسہ ہمارے سر پر پڑ گیا۔ اسی لئے اس میں تھوڑا ادھر ادھر ہوتا ہے لیکن آپ نے جو کہا، میں ضرور آپ سے وعدہ کرتا ہوں کہ میں ساری چیزوں پر غور کروں گا۔ آپ نے ایک اچھی بات کہی کہ ہماری حکومت نے ایوان میں 17 اعلانات کیے تھے، ان کی عمل آوری کے لئے میں اتنی ہی ذمہ داری لے لیتا ہوں۔ میں آج ہی عہدیداروں کو حکم دیتا ہوں۔ میرے خیال سے وہ سارے کے سارے جی اوز جاری کیے گئے ہیں، شاید آپ کو پہنچ بھی گئے ہوں گے، اگر نہیں پہنچے ہیں تو ہم پہنچا دیتے ہیں، ان کی عمل آوری پر ہم ضرور توجہ دیں گے۔ دوسری چیز، آپ نے شہر حیدرآباد کے لئے بھی کہا۔ ہم ضرور اس پر بھی زیادہ توجہ دیں گے۔ ہم SRDP وغیرہ کچھ پروگرامس لے رہے ہیں، حیدرآباد کے اطراف و اکناف پانی بھی فراہم کیا گیا ہے، جن علاقوں میں پانی نہیں پہنچ سکا، جلد سے جلد وہاں پر بھی پانی فراہم کر دیا جائے گا۔ میں آپ کو یہ یقین دیتا ہوں۔

కొంత మంది రైతులు మిగిలిపోయారని ఇంతకు ముందు సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు చెప్పారు. I am once again reiterating. పోచారం గారికి నేను కూడా చెప్పాను. Once again I request the Hon'ble Minister for Agriculture. నిజంగా అలాంటి రైతులు ఉన్నారా, ఉంటే ఎంత మంది ఉన్నారు? తాండూర్‌లో కూడా ఈ విధంగా కొంత మంది రైతులు ఉన్నారని రవాణ మంత్రిగారు చెప్పగా వ్యవసాయ శాఖ మంత్రి, పోచారం గారు వారికి న్యాయం చేసినట్లుగా నేను పేపర్లలో చూశాను. కావున, ఇంకా ఎవరైన రైతులు మిగిలిపోయినట్లైతే వారికి చెల్లించాల్సిన రూ.50కోట్లు, రూ.100కోట్ల గురించి మనం వెనుకకు వెళ్లాల్సిన అవసరం లేదు. నిజంగా బాధితులు ఉన్నట్లయితే పూర్తి చేయమని కోరుతున్నాను. దాని గురించి కూడా మేము వెనుకకు పోయే పరిస్థితి లేదు. ముగించే ముందు నేను ఒక మాట చెబుతాను. ఈ దేశంలో ఉన్న అసంతృప్తిని మనం చూస్తూ ఉన్నాము. వేలాది మంది రైతులు మహా రాష్ట్రలో పాద యాత్రకు వచ్చారని మొన్న కిషన్‌రెడ్డి గారే చెప్పారు, ఆ విధంగా రైతులు ఎందుకు పాదయాత్రకు వస్తున్నారు? Why those conditions are prevailing? దేశంలో 70వేల టి.ఎమ్.సి.ల నీళ్లు ఉన్నాయి. కానీ, మన రాష్ట్రంలో పంటలకు అనువుగా ఉన్నది 40కోట్ల ఎకరాలే. మనకు కావాల్సిన దానికన్నా ఇంకో 30వేల టి.ఎమ్.సి.ల నీళ్లు అడిషనల్‌గా ఉన్నాయి. ప్రతిపొలానికి, ప్రతిగుంటకు, నీళ్లు ఇస్తే కూడా సరిపోయి ఇంకా ఎక్కువ నీళ్లు ఉన్నప్పటికీ సాగునీరు, త్రాగునీళ్లు రాదు. ఖచ్చితంగా ఒక గుణాత్మకమైన మార్పు ఈ దేశ రాజకీయాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. ఎవరు ఏం మాట్లాడుతున్నారు, మీతో ఏమవుతుంది, మాతో ఏమవుతుంది అని పరిహాసాలు చేస్తూ చాలా అల్కగ మాట్లాడుతారు. ఎప్పుడు ఏమవుతుందో ఎవరికి తెలియదు. కానీ ప్రజలు మాత్రం చాలా నిరాశకు గురౌతున్నారు. నేను ప్రకటన చేసిన తర్వాత వందశాతం అనేక రంగాల్లో ఉన్న నిష్ణాతులు, ఈ దేశంలో అనేక మంది మేధావులు మాట్లాడుతున్నారు.

1.50 మ. ఈ దేశంలో అనేకమంది మేధావులు ప్రకటన చేసిన తరువాత అనేక రంగాల్లో ఉన్నవారు, నిష్ణాతులైనవారు మాట్లాడుతున్నారు. చైనా జీడిపి మన రాష్ట్రం జీడిపి కంటే తక్కువగా ఉండేది. ఈనాడు చైనాతో పోలిస్తే, మనకు 4 శాతం కూడా లేదు. వారికి 9 వేల చిల్లర ఉంటే, మనకు 2 వేల చిల్లర ఉంది. మనకన్నా తక్కువగా ఉన్న దేశం చైనా. మనకి జియోగ్రాఫికల్ కనెక్టివిటీ ఉండే దేశం. హిమాలయాలకు అవతలివైపు వాళ్లు, ఇవతలివైపు మనమున్నాము. వారు బాగు పడ్డారు కానీ, మనము బాగుపడలేదు. నాగసాకి, హిరోషిమా తరువాత జపాన్ ఏ విధంగా బాగుపడింది? సింగపూర్, సౌత్ కొరియా దేశాలు ఎట్లా ఉన్నాయి? ఆ దేశాలు ఏ విధంగా అభివృద్ధి చెందాయి? ఎక్కడెక్కడ ఔట్ ఆఫ్ బాక్స్ వచ్చి చేశారో అక్కడ ఖచ్చితంగా బాగుపడ్డారు. 70 సంవత్సరాల పరిపాలనలో రెండు జాతీయ పార్టీలని చెప్పుకొని పరిపాలించినప్పటికీ, ప్రజలు నిరాశకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

ఉద్యోగాల భర్తీ విషయం గురించి కిషన్ రెడ్డిగారు మాట్లాడారు. ఉద్యోగాల భర్తీ ఎంత చేయాలో అంతవరకు చేశాము. మా పరిధిలో ఉండే లక్షా ఇరవై వేల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం చెప్పిన రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి? రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తే తెలంగాణ రాష్ట్రానికి 10, 15 వేల ఉద్యోగాలు మన వాటా మనకు వచ్చి ఉండేది. మాటలు చెప్పారు తప్ప, ఏమి చేయలేదు. కాబట్టి ఉద్యోగాల భర్తీ విషయంలో గానీ, ఉద్యోగాల కల్పనా విషయంలో గానీ, భారతదేశ ఎకానమిని లివరేజ్ చేసే విషయంలో గానీ - the successive Governments have miserably failed. అందుకోసమే ఈనాడు దేశంలో ప్రత్యామ్నాయ ఆలోచనలు జరుగుతున్నాయి. అందులో తెలంగాణ రాష్ట్రం ముఖ్యపాత్ర వహిస్తున్నదని చెప్పడం జరిగింది. ఆ సంగతేంటో కొద్ది రోజుల్లోనే బయట పడుతుంది. అవన్నీ చర్చకు వస్తాయి. మేము చర్చకు పెట్టబోతున్నాము. ఏవో రెండు, మూడు పార్టీలను కలిపి తమషా చేసి 3, 4 పార్టీలను ఒక దగ్గర కూర్చోబెట్టి దానిని ఫ్రంట్ అని అనడం కాదు. ఇది అల్టిమేట్‌గా భారతదేశమును ఏకీకృతం చేసేది. It is a People's Front. What is going to happen in the Country? You will see. It is going to be a People's Front and not mere consisting of Political Parties. అది జరగబోతోంది. నేను తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం వెళ్లిననాడు ఈ విధంగానే అవహేళన చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆయా పథకాలను ప్రవేశపెట్టినప్పుడు కూడా ఈ విధంగానే అవహేళన చేశారు. కానీ వారే కళ్లు బైర్లు కమ్మిపోయి పరేశాన్‌లో ఉన్నారు. ఇప్పుడు అదే జరగబోతోంది. సత్యం, ధర్మం గెలుస్తుంది. గెలవాలని కోరుకుంటే తప్పకుండా గెలిచి తీరుతాము.

తెలంగాణ రాష్ట్రం యొక్క గ్రోత్, దేశం యొక్క గ్రోత్ గురించి కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు చెప్పాము. "Don't curtail the growth of a growing State like Telangana." అని చెప్పాము. కానీ కేంద్ర ప్రభుత్వం వారు పట్టించుకోలేదు. అనేక విషయాల గురించి అడిగాము. అందుకే బెగ్గర్స్ లాగా స్టేట్స్ ఉండకూడదు. రాష్ట్రాలు స్వయం ప్రతిపత్తితో ఉండాలి. కేంద్రం దగ్గర ఉన్న ఐదారు శాఖలను రాష్ట్రాలకు డివాల్వ్ చేయాలి. ఆరోగ్య శాఖ కేంద్రం దగ్గర అవసరం లేదు. వ్యవసాయ శాఖ కేంద్రం దగ్గర, రూరల్ డెవలప్‌మెంట్ కేంద్రం దగ్గర, అర్బన్ డెవలప్‌మెంట్ కేంద్రం దగ్గర

అక్కర్లేదు. ఎక్కడో నడిచే పాఠశాలకు ఏ ఖమ్మం జిల్లాలో, కూసుమంచి మండలంలో జరిగే స్కూలు గురించి ఢిల్లీ ప్రభుత్వానికి ఎందుకండీ? ఎక్కడో మారుమూల ప్రాంతంలో పనిచేసే ఏఎన్ఎమ్‌ల గురించి ఢిల్లీ ప్రభుత్వానికి ఎందుకండీ? ఇవన్నీ డివాల్వ్ చేయాలి. కేంద్రం ఏం పనులు చేయాలో చేయకుండా వారు చేయకూడని పనులు చేస్తూ, రాష్ట్రాలను బికారులుగా మార్చి సెంట్రలైజ్ చేస్తున్నారు. మాటలలో చెబుతారు Federalism means “a Union of States”. పవర్స్‌ను సెంట్రలైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే ఈనాడు అనేక రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రొటెస్ట్ చేస్తున్నారు. మీటింగులు జరుపుతున్నారు. నేషనల్ ఇంటిగ్రేషన్ కూడా మంచిది కాదు. ఈ పరిస్థితి ఈ విధంగానే ఉండడం జాతి సమగ్రతకు మంచిది కాదు. దక్షిణ భారతదేశం గురించి దక్షిణాది మంత్రులు మాత్రమే మాట్లాడుతున్నారు. ఓపెన్ లెటర్స్ రాస్తున్నారు. అ పరిస్థితి రాకూడదు. మంచిది కాదు. I don’t support that. కానీ, దేశం అభివృద్ధిలో ముందుకు పోవాలంటే, రాజకీయాల్లో గుణాత్మకమైన మార్పు, ఈ దేశంలో రావాలి. ఎవరో వచ్చి చేయరు. There is going to be a very good beginning. తెలంగాణ తరపు నుండి నేను తమరి ఆశీర్వాదంతోని అందులో క్రియాశీల పాత్ర పోషిస్తానని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

**MR. SPEAKER:-** The question is:

“That the Telangana Appropriation Bill, 2018” be taken into consideration.”

(Pause)

The motion was adopted and the Bill was considered.

**MR. SPEAKER:-** I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

“That Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill.”

(Pause)

The motion was adopted and Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

**SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE):-** Sir, I beg to move:

“That the Telangana Appropriation Bill, 2018 be passed.”

**MR. SPEAKER:-** Motion moved. The question is:

“That the Telangana Appropriation (No.2) Bill, 2018 be passed.”

(Pause)

The motion was adopted and the Bill was passed.

**MR. SPEAKER:-** The question is:

“That the Telangana Appropriation (No.2) Bill, 2018 be taken into consideration.”

(Pause)

The motion was adopted and the Bill was considered.

**MR. SPEAKER:-** I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

“That Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill.”

(Pause)

The motion was adopted and Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

**SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE):-** Sir, I beg to move:

“That the Telangana Appropriation (No.2) Bill, 2018 be passed.”

**MR. SPEAKER:-** Motion moved. The question is:

“That the Telangana Appropriation Bill (No.2), 2018 be passed.”

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానం అనుమతి గురించి

శ్రీ జి. కిషన్ రెడ్డి గారు “రాష్ట్రబడ్జెట్‌లో జిహెచ్ఎంసి మరియు వాటర్ వర్క్ శాఖలకు అతి తక్కువ శాతం నిధులు కేటాయించిన విషయాన్ని చర్చించాలని కోరుతూ” ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

**MR. SPEAKER:-** Now, Lunch Break.

(The House then adjourned at 1.56 PM for Lunch)

3.20 మ. (The House re-assembled at 3.23 P.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

**ప్రభుత్వ బిల్లు**

**తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయాల (స్థాపన మరియు క్రమబద్ధము) బిల్లు, 2018**

**(ప్రతిపాదించబడినది)**

**GOVERNMENT BILL:**

**SRI KADIAM SRIHARI (MINISTER FOR EDUCATION):-** Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018."

**MR. SPEAKER:-** Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

**ప్రకటన**

**శాసనసభ సమావేశాలను అదనముగా రెండు రోజులు పొడిగించుట గురించి**

Re:- Extension of Session by two more days.

**MR. SPEAKER:-** As requested by the Leader of the House and the Hon'ble Chief Minister and as agreed to by all the Floor Leaders and with the consent of the House I am to announce to the House that the Sittings of the Assembly Session will be extended by two more days ie., on 28th and 29th March, 2018.

Now, the House is adjourned to meet again at 10.00 A.M tomorrow.

(The House then adjourned at 3.29 P.M to meet again at 10.00 A.M on Wednesday, the 28th March, 2018.)

* * *

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana  Legislative Assembly and Printed at  Assembly Press, Public Gardens, Hyderabad.”**